స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 65 | గురువారం, 23 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 65 | WEDNESDAY, JULY 23, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## ఎల్‌నినో సన్నద్ధతపై రాష్ట్ర నిపుణుల కమిటీ తొలి సమావేశం

• శాస్త్రీయ విశ్లేషణ ఆధారంగా కార్యాచరణ ప్రణాళిక • చిన్నారెడ్డి అధ్యక్షతన కమిటీ అధ్యయనం

2





# కాంగ్రెస్, బిజెపి పోటాపోటీ ఆందోళనలు

### లోక్‌భవన్ ముట్టడికి కాంగ్రెస్ యత్నం

### గాంధీభవన్ ముట్టడికి బిజెపి దూకుడు

• ఇరువర్గాల పరస్పరం దాడులతో ఉద్రిక్తత
• రంగంలోకి దిగి పరిస్థితిని అదుపు చేసిన పోలీసులు
• నగరంలో పలువురు కాంగ్రెస్, బిజెపి నేతల అరెస్ట్
• హన్మకొండలో ఆందోళనలో పాల్గొన్న భట్టి, సురేఖ
• బిజెపి కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితి
• రామచంద్రరావు, ఎమ్మెల్యే రాకేశ్‌ల ముందస్తు అరెస్ట్
• కరీంనగర్‌లో బండి కార్యాలయంపై దాడికి యత్నం

హైదరాబాద్ ప్రతినిధి/హన్మకొండ, జులై22 (వార్త వేదిక సూర్య): కాంగ్రెస్, బీజేపీ ఆందోళనలతో బుధవారం హైదరాబాద్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లోక్‌భవన్ ముట్టడికి పిలుపునివ్వగా, మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ నివాసం ఎదుట కాంగ్రెస్ చేపట్టిన నిరసనను ఖండిస్తూ బీజేపీ నాయకులు గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. దీంతో ఇరువర్గాలు ముట్టడికి బలయుదేరడంతో పాటు పరస్పర దాడులకు తెగించారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. రాహుల్ గాంధీ అరెస్ట్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు చేస్తున్న నిరసనలతో నాంపల్లి బీజేపీ కార్యాలయం దగ్గర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీజేపీ ఆఫీస్ ముట్టడికి కాంగ్రెస్ నేతలు యత్నించారు. కాంగ్రెస్ నేతలు రాకుండా బీజేపీ నేతలు కర్రలతో అడ్డుకున్నారు. మరోపక్క.. రాజ్ భవన్ ముట్టడికి యత్నించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులను పోలీసులు నాంపల్లి మిగతా 2లో..

## కొడంగల్‌లో సిఎం రేవంత్‌రెడ్డి భారీ ర్యాలీ

• కాంగ్రెస్ అగ్రనేతల అరెస్ట్‌కు నిరసన • కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్

వికారాబాద్, జులై22 (వార్త వేదిక సూర్య): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ తదితరుల అరెస్ట్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో భారీ నిరసన ప్రదర్శనలు చేపట్టింది. కొడంగల్ ర్యాలీలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..భాజపా అధికారంలో ఉన్న రాష్టాల్లో ప్రశ్నపత్రాలను అమ్ముకుంటున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దిల్లీలో నిన్న రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టును వ్యతిరేకిస్తూ అంబేద్కర్ కూడలిలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో సీఎం మిగతా 2లో..




## మూడోరోజూ పార్లమెంట్‌లో గందరగోళం

• విపక్షాల నిరసనలతో హోరెత్తిన సభ • నల్ల చొక్కాలతో పార్లమెంట్ ముందు విపక్షాల నిరసన



న్యూఢిల్లీ, జులై22: వరుసగా మడో రోజు కూడా పార్లమెంట్‌లో గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యులు వాయిదా తీర్మానాలపై చర్చకు పట్టబట్టడంతో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. బుధవారం కూడా లోక్‌సభ, రాజ్యసభలో గందరగోలం నెలకొన్నది. దీంతో 2సభలు 12గంటల వరకు వాయిదా పడ్డాయి. తాము ఇచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చ చేపట్టాలని లోక్‌సభలో విపక్షాలు డిమాండ్ చేశాయి. సభను ఆర్డర్‌లోకి తెచ్చేందుకు స్పీకర్ ఓం బిర్లా ప్రయత్నించారు. కానీ ఫలితం కనిపించలేదు. ప్రశ్నోత్తరాల సమయం జరిగే రీతిలో విపక్షాలు సహకరించాలని ఆయన కోరారు. ఎటువంటి సమస్యపైన అయినా చర్చ చేపట్టేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. కానీ విపక్ష సభ్యులు వినిపించుకోలేదు. నినాదాలు చేశారు. దీంతో సభను మధ్యాహ్నం 12 గంటలవరకు వాయిదా వేశారు. రాజ్యసభలో కూడా విపక్షాలు సీజేపీపై లాఠీచార్జ్ అంశాన్ని చర్చించాలని పట్టుపట్టాయి. కానీ చైర్మెన్ సీపీ రాధాకృష్ణన్ వ్యతిరేకించారు. గందరగోళ నేపథ్యంలో సభను 12 వరకు వాయిదావేశారు. మరో వైపు విపక్ష ఎంపీలు ఇవాళ నల్ల దుస్తులు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఆవరణలో ప్లకార్డులు పట్టుకుని ప్రదర్శన చేశారు. నీట్ పేపర్ లీకేజీ అంశంలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు నిరసనగా నల్ల దుస్తులు ధరించినట్లు కాంగ్రెస్ ఎంపీ పవన్ ఖేరా ఆరోపించారు.

## చలో సంసద్‌పై పోలీసుల లాఠీన్యం

### అత్యవసర చర్చకు సుప్రీం తిరస్కరణ

న్యూఢిల్లీ, జులై22: జనతాపార్టీ 'చలో సంసద' మార్చ్‌లో భాగమైన నిరసనకారులపై పోలీసు లాఠీఛార్జ్‌కు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. అయితే.. దాని అత్యవసర విచారణకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని.. అలాగే పిటిషనర్ కూడా తన సమయాన్ని వృథా చేసుకోవద్దని ఈ సందర్భంగా ప్రధాన న్యాయమర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. నిరసనకారులపై పోలీసు చర్యకు సంబంధించిన వీడియోల గురించి పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రస్తావించగా.. 'మాకు వీడియోలు చూసే సమయం లేదు' అని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈ పిటిషన్ అత్యవసర విచారణకు దిల్లీ హైకోర్టు కూడా నిరాకరించిన సంగతి మిగతా 2లో..



## ఎల్‌నినో షాక్‌ను తట్టుకున్న విద్యుత్ వ్యవస్థ

• రాష్ట్రంలో పవర్ కట్ అనేదే లేదు • వర్షాకాలంలోనూ వేసవిని తలపించిన 16,500 మెగావాట్ల పీక్ డిమాండ్ • 2 వేల మెగావాట్ల నిరంతరాయంగా విద్యుత్ సరఫరా • దేశంలోనే తొలిసారిగా 'ఎలక్ట్రిసిటీ అంబులెన్స్' • అప్పుల రీస్ట్రక్చరింగ్‌తో డిస్కంలను నంబర్'1గా తీర్చిదిద్దే ప్రణాళికలు • ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష

2లో..




## కాంగ్రెస్ ఓట్లు తొలగించేందుకు బిజెపి ఎత్తులు

• కొడంగ్‌లో నన్ను దెబ్బతీయాలని కుట్రలు
• ఓట్లు పోకుండా జాగ్రత్తలు తీసుకోండి
• సర్‌పై బూత్‌లెవల్ కార్యకర్తలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



వికారాబాద్, జులై22 (వార్త వేదిక సూర్య): కొడంగల్ ప్రజలు, కార్యకర్తల ఆశీర్వాదంతోనే కాంగ్రెస్‌కు రాష్టానికి నాయకత్వం వహించే అవకాశం వచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం కొడంగల్‌లో పర్యటించిన సీఎం.. స్థానిక నాయకులు, బీఎలఏలతో సర్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'కొడంగల్‌లో నన్ను దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో దెబ్బతీయాలంటే పునాదులు దెబ్బతీయాలని చూస్తున్నారు. పేర్లు వేరైనా బీఆరఎస్, బీజేపీ రెండూ ఒక్కటే. కొడంగల్‌లో కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లు తొలగించాలని చూస్తున్నారు. ఇంట్లో పొగపెడితే రేవంత్‌రెడ్డి బయటకు రాకుండా ఉంటారని కుట్రలు చేస్తున్నారు. ఎదురు నిలబడలేక దొంగదెబ్బ తీయాలని కుట్ర చేస్తున్నారు. కొడంగల్‌లో కుట్రలు చేసే వారిని బొంద పెట్టే బాధ్యత విపై ఉందని సిఎం అన్నారు. 119 నియోజకవర్గాలను అభివృద్ధి చేయడం కోసం రోజుకు 18 గంటలు పనిచేసినా సమయం సరిపోవడంలేదని సీఎం తెలిపారు. ఆగస్టు 3 వరకు సర్ గడువు ఉందన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో మొత్తం 2,51,255 ఓట్లున్నాయని.. కానీ 1,96,626 ఓట్లు మాత్రమే సర్‌లో నమోదు చేసుకున్నారని.. మిగిలిన 54,635 నమోదు చేసుకోలేదని సీఎం తెలిపారు. మొత్తం ఓట్లలో ఇంకా 22 శాతం నమోదు జరగలేదని చెప్పారు. ఆ ఓట్లను తొలగిస్తే మిగతా 2లో..



## పదేళ్లలో 152 పేపర్ లీక్ కేసులు

• ఒక్క దాంటలో కూడా దోషులను తేల్చలేదు
• ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే
• ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాల్సిందే
• మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ డిమాండ్

2లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY సంపుటి:2 | సంచిక: 64 గురువారం 23 జులై, 2026

## కాంగ్రెస్ ఓట్లు తొలగించేవందెకు బిజెపి ఎత్తులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదం పొంచి ఉందన్నారు. వారంద రినీ తిరిగి నమో దు చేయించాల్సిన బాధ్యత బీఎలఏలపై ఉందన్నారు. ఓటు పోగొట్టుకుంటే గుర్తింపు ఉండదని సీఎం తెలిపారు. ఓటు లేకుంటే చనిపోయిన వారితో సమానమన్నారు. కార్యకర్తగా ఇంటింటికీ వెళ్లి ఓటరు వెరిఫికేషన్ ఫారం నమోదు చేయించాలని నేతలకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ఓట్లు తొలగించాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బీజేపీ, బీఆరఎస్ ఒక్కటై కాంగ్రెస్‌ను దొంగదెబ్బ తీయాలని గూడుపు ఠాణి చేస్తున్నాయని మండిపడ్డారు. ఓటర్ల వి వరాలు ఎన్నికల అధికారులకు అందించాల్సి న బాధ్యత బూత్ లెవెల్ ఏజెంట్ల పైనే ఉం దన్నారు. ఈనెల 30లోగా నూటికి నూరు శాతం కొడంగల్ నియోజకవర్గంలో ప్రక్షాళన పూర్తి కావాలని తెలిపారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ ఓటు కోల్పోవడానికి వీల్లేద ని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## చలో సంసద్‌పై పోలీసుల లాఠిన్యం

(మొదటి పేజీ తరువాయి)

తెలిసిందే. ఈ అంశంలోకి తమను లాగొ ద్దని వ్యాఖ్యానించింది. దాంతో ఈ వ్యవహా రం సుప్రీంకోర్టుకు చేరింది. ఈ లాఠీఛార్జిపై కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని పిటిషనర్ కోరారు. నీట్ లీకేజీకి బాధ్యత వహి స్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధా న్ రాజీనామా చేయాలని, విద్యా వ్యవస్థలో సంస్కరణలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన చలో పార్లమెంటు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీ సింది. వేల మంది సీజేపీ మద్దతుదారులు పార్లమెంటువైపు దూసుకురావడం, బారికేడ్లను దాటి వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకుని బాష్పవాయు గోళాలు ప్రయోగించడం, లాఠీఛార్జి చేయడంతో ఆ ప్రాంతం రణరంగాన్ని తలపించింది. పలుచోట్ల రాళ్లు రువ్వడం, ఘర్షణ పడటం, తోపులాటలతో అటు పోలీసులు, ఇటు ఆందోళనకారులు గాయపడ్డారు. చాలా మంది రక్తమోడుతున్న వీడియోలు వైరలయ్యాయి. వీటిని చూపుతూ విచారణ కోరారు. అయితే సుప్రీం ప్రధాన న్యాయమర్తి వాటిని తిరస్కరించారు. అత్యవసరంగా చర్చించాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు.

## పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

• సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన పొంగులేటి

హైదరాబాద్, జులై22 (వార్త వేదిక సూర్య):

పేదవాడి ఆత్మగౌరవమైన సొంత ఇంటి కలను మేం నెరవేరుస్తున్నామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరిట ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. గాంధీభవన్‌లో ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలను ఆయన స్వీకరించారు. అనంతరం నిర్వహించిన విడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో ప్రజల బాధలు వినడానికి ఎలాంటి అవకాశం ఉండేది కాదన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 7.5 లక్షల ఇళ్లు మంజూరు చేశాం. గతంలో హైదరాబాద్ వంటి నగరంలో సొంత ఇల్లు కలగానే ఉండేది. అప్పట్లో డబుల్ బెడ్ రూమ్ అంటూ మాయ మాటలు చెప్పి మోసం చేశారు. మేం హైదరాబాద్‌లో ఎకరం రూ.200 కోట్లు ఉన్నా.. ప్రజల సొంత ఇంటి కలను నెరవేరుస్తున్నాం. నగర ప్రజలు ఇళ్ల కోసం 'విసేవ'లో అప్లై చేసుకోవాలి. గతంలో చేసిన వారు కూడా మరోసారి దరఖాస్తు చేసుకోవాలని పొంగులేటి తెలిపారు.

# కాంగ్రెస్, బిజెపి పోటాపోటీ ఆందోళనలు

(మొదటి పేజీ తరువాయి)

పీఎస్‌కు తరలించారు. కార్మిక శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి నాంపల్లి పీఎస్‌కు చేరుకున్నారు. ఖైరతాబాద్‌లో కూడా కాంగ్రెస్ ఆందోళనకు దిగింది. నెక్లెస్ రోడ్డులోని ఐమాక్స్ సవిపంలో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం దగ్గరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుకున్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లోక్ భవన్ ముట్టడికి యత్నించిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ఘటనా స్థలంలో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్దకు చేరుకున్న బీజేపీ నాయకులను అక్కడే అడ్డుకున్నారు. అలాగే లోక్‌భవన్ వైపు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఖైరతాబాద్ సర్కిల్ వద్ద నిలువరించారు. ఈ క్రమంలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ రాష్ట్ర కార్యాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా కర్రలతో దాడులు జరిగాయని, కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసు వాహనాలపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేసినట్లు సమాచారం. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించారు. ముందస్తు చర్యల్లో భాగంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. తొలుత కాంగ్రెస్ నేతలు హైదరాబాద్ నెక్లెస్‌రోడ్ నుంచి లోక్‌భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అజారుద్దీన్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ర్యాలీ లోక్‌భవన్‌కు చేరుకున్న వెంటనే మంత్రులు, కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో కరీంనగర్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కేంద్రమంత్రి బండి సంజయ్ ఇంటిని ముట్టడించేందుకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లగా... వారిని బీజేపీ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా అడ్డుకున్నారు. చేతుల్లో కర్రలతో బండి సంజయ్ ఇంటికి బీజేపీ నేతలు కాపలాగా నిలవడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. బీజేపీ నేతలపై కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడులకు తెగబడ్డారు. ఇరు పార్టీల కార్యకర్తలు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో కరీంనగర్ వీధులు రణరంగాన్ని తలపించాయి. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఉద్రిక్తతలను అదుపు చేసేందుకు లాఠీలకు పనిచెప్పారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను చెదరగొట్టి, పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా... కాంగ్రెస్ దాడికి నిరసనగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు బీజేపీ శ్రేణులు యత్నించాయి.




అయితే వారిని కాంగ్రెస్ నేతలు అడ్డుకోవడంతో మరోసారి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. రెండు ప్రధాన పార్టీల సవాల్‌ప్రతిసవాల్‌తో కరీంనగర్‌లో భారీగా పోలీసు బలగాలను మోహరించారు.

### హన్మకొండలో ఆందోళనలో భట్టి, కొండా సురేఖ

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపీ ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలను కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా అరెస్ట్ చేయడాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ హన్మకొండ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రి కొండ సురేఖతో కలిసి భట్టి విక్రమార్క తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజుతో పాటు పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలను కర్కశంగా అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని తీవ్రంగా అవమానించడమేనని మండిపడ్డారు. నీట్ పరీక్ష పత్రాల లీకేజీతో దేశంలోని కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమైందని, ఈ అక్రమాలపై ప్రశ్నిస్తూ ఆందోళన చేస్తున్న అమాయక విద్యార్థులు, ఆడపిల్లల పట్ల పోలీసులు విచక్షణారహితంగా వ్యవహరించి లాఠీచార్జ్ చేయడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష పత్రాల లీకేజీకి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ హయాంలో దేశంలో అరాచక పాలన సాగుతోందని, ప్రజల సమస్యలు వినడం మానేసి ప్రశ్నించిన వారిపై దాడులు, అరెస్టులు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. లాఠీలతో విద్యార్థుల గొంతును, అరెస్టులతో రాహుల్ గాంధీ పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం ఆపలేదని స్పష్టం చేశారు. దేశ యువత భవిష్యత్తు కోసం, విద్యా వ్యవస్థను కాపాడుకోవడానికి రాహుల్ గాంధీ దిక్సూచిలా నిలిచి పోరాడుతున్నారని.. కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్షాలు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆఖరి వరకు పోరాడతాయని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థను రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ చేపడుతున్న ఈ పోరాటానికి దేశంలోని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఈ సందర్భంగా




డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.

### బిజెపి కార్యాలయం వద్ద ఉద్రిక్తత.. రామచంద్రరావు, ఎమ్మెల్యే రాకేశ్ అరెస్ట్

కాంగ్రెస్, బిజెపిల ఆందోళనలో భాగంగా హైదరాబాద్ బిజెపి కార్యాలయం వద్ద ఉద్రిక్తత ఏర్పడింది. గాంధీభవన్ ముట్టడికి బీజేపీ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో బీజేపీ నేతలు పోలీసుల చర్యలను వ్యతిరేకిస్తూ నిరసనకు దిగారు. నేతల అరెస్టుల సందర్భంగా పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యాలయం పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేశారు. బీజేపీ నాయకుల అరెస్టుపై పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాసం ఎదుట మంగళవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆందోళన చేశారు. దీనికి నిరసనగా బీజేపీ అగ్రనేతలు గాంధీభవన్‌ను ముట్టడించాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో బీజేపీ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో హై టెన్షన్ నెలకొంది. కరీంనగర్‌లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యాలయం వద్ద కూడా ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు బండి సంజయ్ కార్యాలయం వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో అక్కడ భారీగా పోలీసులు మోహరించారు. కాంగ్రెస్ నేతలను అడ్డుకునే క్రమంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. నంతరం కాంగ్రెస్ కార్యకర్తలు బండి సంజయ్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. దీంతో ఆఫీసు పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్తత కొనసాగింది. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశారు. రాష్ట్రంలో ఒకే రోజు బీజేపీ రాష్ట్ర కార్యాలయం, కేంద్ర మంత్రి బండి సంజయ్ కార్యాలయం వద్ద చోటుచేసుకున్న ఈ పరిణామాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. పోలీసులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సవిక్షిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపడుతున్నారు.

# కొడంగ్‌లో రేవంత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ఈసందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... నీట్ ప్రశ్నపత్రాలను పల్లీబఠానీల్లా కోట్ల రూపాయలకు అమ్ముకున్నారని ధ్వజమెత్తారు. రాజకీయ పార్టీలకతీతంగా దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయని, ప్రజా ఆందోళనలు పరిగణనలోకి తీసుకుని ధర్మేంద్ర ప్రదాన్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నపత్రాలు అమ్ముకున్న వారిని అరెస్టు చేసి జైల్లో పెట్టాలన్నారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ధర్మేందప్రదాన్ చెలగాటం ఆడారు. ఆయన రాజీనామా చేయాలని ఢిల్లీలో యువత ఆందోళన చేపట్టింది. పార్లమెంటరీ వ్యవస్థలో ప్రజా సమస్యల్ని ప్రస్తావించడం ప్రజాప్రతినిధుల బాధ్యత. 20వ తేదీ నుంచి ప్రారంభమైన పార్లమెంట్ ఉభయ సభల్లో.. ప్రశ్నపత్రాల లీకేజీ అంశంపై చర్చించాలని కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి అడిగినా ప్రభుత్వం అనుమతించడం లేదు. లోక్‌సభ స్పీకర్ అంగీకరించడం లేదు. ప్రజాస్వామ్యానికి ఇది దురదృష్టకరమైన పరిస్థితి. ఢిల్లీ పోలీసులు రాహుల్ గాంధీని కొడితే ఆయన ముక్కులో నుంచి రక్తం కారింది. ఈ దేశం కోసం రక్తం చిందించడంలో రాహుల్ గాంధీ మొదటివారు కాదు.. చివరివారూ కాదు. ఆనాడు మహాత్మాగాంధీ తెల్లదొరలతో కొట్లాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు. గాంధీజీని పొట్టన పెట్టుకున్న గాడ్సే వారసులు విరు అంటూ భాజపాపై తీవ్ర విమర్శలు చేశారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సాక్షిగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై కేంద్ర ప్రభుత్వ, పోలీసుల పాశవిక దాడికి ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీక్‌తో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు.విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను అరెస్టు చేసి, పేపర్ లీక్ చేసిన వాళ్లను జైల్లో పెట్టాల్సింది పోయి.. విద్యార్థులపై పాశవిక దాడి జరిపారని ఫైర్ అయ్యారు. ఆడపిల్లలపై దాడి చేశారని.. విద్యార్థుల తలలు పగలగొట్టారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పదుల సంఖ్యలో విద్యార్థులు కనిపించడంలేదని, వారిని ఎక్కడికైనా తీసుకెళ్లారా? లేక కిడ్నాప్ చేశారో తెలియదన్నారు. విద్యార్థులకు మద్దతుగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ.. ప్రధాని ఇంటి ముందు నిరసన చేపట్టారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కు అని చెప్పుకొచ్చారు. పేపర్ లీక్‌పై పార్లమెంటులో చర్చ జరగకుండా అడ్డుకున్నారని.. రాహుల్ గాంధీపై పాశవిక దాడితో ఆయన రక్తం నేలకు చిందిందన్నారు. దేశం కోసం రక్తం చిందించడం గాంధీ కుటుంబానికి కొత్త కాదని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్నా సోనియా గాంధీ ప్రధాని పదవి తీసుకోలేదని.. మంత్రి పదవి కూడా చేపట్టలేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రతిపక్ష నాయకుడిగా ఖర్గేను నియమించారు తప్ప పదవులు తీసుకోలేదని చెప్పుకొచ్చారు. 2019 ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినావి సంస్థ గ్లోబరీనా అవకతవకలకు పాల్పడి విద్యార్థుల ప్రాణాలు బలిగొందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణలో పప్పులు ఉడకవని పేరు మార్చుకుని గ్లోబరీనా సంస్థ కేంద్రం వద్దకు వెళ్లిందని.. అప్పుడే ఆ సంస్థపై క్రిమినల్ కేసులు పెట్టి ఉంటే ఇప్పుడు ఇలా జరిగి ఉండేది కాదన్నారు. నీట్ పరీక్ష నిర్వహించడంతో దొంగతనం చేయొచ్చన్న ధైర్యం వాళ్లకు వచ్చిందని విమర్శించారు. అఃSఇలో జరిగిన అక్రమాలు, నీట్ పరీక్ష పేపర్ లీకేజ్‌పై విద్యార్థులు నిరసన తెలిపారని అన్నారు. లాఠీలు కాంగ్రెస్‌కు కొత్త కాదని.. ఆంగ్లేయులతో పోరాడి తరిమికొట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. దేశాన్ని దోచుకుంటుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. యువత పక్షాన నిలిచి మోదీపై పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అందరం కలిసి పోరాటం చేసి మోదీని గద్దె దించి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తొలుత రేవంత్‌రెడ్డి నివాసం నుంచి కొడంగల్‌లోని అంబేద్కర్ కూడలి వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో స్థానిక నేతలు భారీ ఎత్తున పాల్గొన్నారు. బిజెపికి, కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# 'ఎల్‌నినో' షాక్‌ను తట్టుకున్న విద్యుత్ వ్యవస్థ

హన్మకొండ, జులై22 (వార్త వేదిక సూర్య):

'ఎల్ నినో' ప్రతికూల వాతావరణ ప్రభావంతో వర్షాకాలంలోనూ వేసవిని తలపించిన విద్యుత్ డిమాండ్, పడిపోయిన జల విద్యుత్ ఉత్పత్తితో ఒకేసారి పడిన 7,000 మెగావాట్ల అదనపు భారాన్ని తెలంగాణ విద్యుత్ వ్యవస్థ అత్యంత సమర్థవంతంగా తట్టుకుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. సాధారణంగా వర్షాకాలంలో 11,000 మెగావాట్లుగా ఉండే పీక్ డిమాండ్ అనూహ్యంగా 16,500 మెగావాట్లకు చేరడం, మరోవైపు సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేక 2,000 మెగావాట్ల జల విద్యుత్ (హైడల్ పవర్) నిలిచిపోవడం డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థపై తీవ్రమైన షాక్ లాంటి ఒత్తిడిని తెచ్చిందన్నారు. అయినప్పటికీ, విద్యుత్ సిబ్బంది అహర్నిశలు శ్రమించి, ముందుచూపుతో పక్కా ప్రణాళికలను అమలు చేయడం వల్లే ఈ సంక్లిష్ట పరిస్థితులను దాటుకొని ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా ఉచిత, నాణ్యమైన విద్యుత్‌ను అందించగలుగు తున్నామన్నారు. హనుమకొండలోని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో విద్యుత్ రంగ ప్రగతిపై ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సవిక్షించారు. ఈ సమావేశంలో మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు సీఎండీ వరుణ్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ కాళేశ్వరం, దేవాదుల, సీతారామ వంటి బృహత్తర ఎత్తిపోతల పథకాలతో పాటు వర్షాభావంతో రైతులు బోర్ వెల్స్ ఎక్కువగా వాడటం వల్ల పెరిగిన విద్యుత్ అవసరాలను ప్రభుత్వం విజయవంతంగా మేనేజ్ చేసిందన్నారు. రాష్ట్రంలో 'పవర్ కట' అనేదే లేదని, వర్షాలు, ఈదురుగాలుల వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల స్తంభాలు, లైన్లపై చెట్లు కూలినప్పుడు మాత్రమే తాత్కాలికంగా విద్యుత్ అంతరాయం కలుగుతుందని, దీనిని ప్రజలు పవర్ కట్‌గా భావించవద్దని స్పష్టం చేశారు. 'ప్రజా బాట', 'పొలం బాట' వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా అధికారులు స్వయంగా ప్రజల వద్దకే వెళ్తూ సమస్యలను పరిష్కరిస్తున్నారని అభినందించారు. గతంలో ఎక్కువ వడ్డీలతో తెచ్చిన పాత రుణాలను 'రీస్ట్రక్చరింగ' చేయడం ద్వారా సంస్థల రుణభారం తగ్గించి, డిస్కంలను దేశంలోనే నంబర్'1 స్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. విద్యుత్ సేవా ప్రమాణాలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు దేశంలోనే ప్రథమంగా తెలంగాణలో ఎలక్ట్రిసిటీ అంబ్యులెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించారు. గతంలో వైద్యారోగ్య శాఖలో 108 అంబ్యులెన్స్ సేవలు తీసుకొచ్చిన తరహాలోనే, ఇప్పుడు విద్యుత్ అత్యవసర సమస్యల కోసం ట్రాన్స్‌ఫార్మర్లు, నిచ్చెనలు, వైర్లతో పాటు నిపుణులైన ఇంజనీర్లు నిరంతరం అందుబాటులో ఉండేలా ఈ వాహనాలను రంగంలోకి దించామన్నారు. వినియోగదారులు ఉచిత టోల్ ఫ్రీ నంబర1912 కు ఫోన్ చేయగానే, కృత్రిమ మేధస్సు (ఒఎ) సాంకేతికత ద్వారా సమాచారాన్ని స్వీకరించి, ఆటోమేటిక్‌గా క్షణాల్లో సమాచారాన్ని అంబ్యులెన్స్ సిబ్బందికి చేరవేస్తుందని... మెసేజ్ ఆధారంగా అంబ్యులెన్స్ నిమిషాల వ్యవధిలోనే ఘటనా స్థలానికి చేరుకుని సమస్యను తక్షణమే పరిష్కరిస్తుందని వివరించారు. విద్యుత్ వ్యవస్థకు మలస్తంభాలైన లైన్‌మెన్లు, ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందని ఉద్ఘాటిస్తూ... విధి నిర్వహణలో అనుకోకుండా ప్రమాదం జరిగి సిబ్బంది మరణిస్తే ఆ కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు రూ. 1.20 కోట్లు బీమా సౌకర్యాన్ని కల్పించామని తెలిపారు. అలాగే లైన్ క్లియరెన్స్ సమయంలో ప్రమాదాలను అరికట్టేందుకు అవసరమైన సేఫ్టీ కిట్లు, యనిఫారాలు అందించినట్లు పేర్కొన్నారు. మరోవైపు 'గృహజ్యోతి' పథకం ద్వారా 200 యనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుతున్న 53 లక్షల కుటుంబాల బిల్లుల మొత్తాన్ని ఆర్థిక శాఖ డిస్కం కంపెనీలకు చెల్లిస్తోందని తెలిపారు. దీంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 30 లక్షల వ్యవసాయ పంప్‌సెట్లకు ఏటా అయ్యే ?రూ. 14,000 కోట్ల సబ్సిడీ నిధులను? కూడా ఆర్థిక శాఖ నేరుగా డిస్కంలకు విడుదల చేస్తోందని వెల్లడించారు.



## ఎల్‌నినో సన్నద్ధతపై రాష్ట్ర నిపుణుల కమిటీ తొలి సమావేశం

• శాస్త్రీయ విశ్లేషణ ఆధారంగా కార్యాచరణ ప్రణాళిక • చిన్నారెడ్డి అధ్యక్షతన కమిటీ అధ్యయనం

హైదరాబాద్, జులై22 (వార్త వేదిక సూర్య):

వాతావరణ మార్పుల ప్రభావం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు సన్నద్ధత అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలో ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల ప్రభావాన్ని అంచనా వేయడం కోసం నిపుణుల కమిటీ భేటీ అయ్యింది. వ్యవసాయం దాని అనుబంధ రంగాల కోసం రాష్ట్ర స్థాయి అత్యవసర కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం, ఉపశమన, అనుసరణ చర్యలను సిఫారసు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 27 మంది సభ్యులతో కూడిన బహుళ విభాగాల నిపుణుల కమిటీ తొలి సమావేశం బుధవారం ప్రజాభవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా మండలి ఉపాధ్యక్షులు డా.జి.చిన్నారెడ్డి అధ్యక్షతన జరిగింది. కమిటీలో భారత వాతావరణ శాఖ, ఇక్రిశాట్, ఐసీఏఆర్'క్రిడా, నాబార్డ్, వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య విశ్వవిద్యాలయాలు, భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ, భారతీయ నూనెగింజల పరిశోధనా సంస్థ, మార్క్ ఫెడ్, ఆయిల్‌ఫెడ్, జాతీయ విత్తన సంస్థ, తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలు, పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాలకు చెందిన నిపుణులు సభ్యులుగా ఉన్నారు. ఈ సందర్భంగా డా. జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత నైరుతి రుతుపవనాల కాలంలో తెలంగాణలో అసాధారణ వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. గత ఆరు నెలలుగా ఎల్ నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనాలు ఉన్నప్పటికీ, రాష్ట్రంలో సాధారణ వర్షపాతం నమోదవుతుందని చాలా మంది భావించారని, అయితే జూన్ 1నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో సగటున సుమారు 30శాతం వర్షపాత లోటు నమోదైందని, 10జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదుకాగా, 23జిల్లాల్లో వర్షపాత లోటు ఉందని తెలిపారు.

## పదేళ్లలో 152 పేపర్ లీక్ కేసులు

న్యూఢిల్లీ, జులై22: గత 10 ఏళ్లల్లో 152 పేపర్ లీక్ ఉదంతాలు వెలుగు చూశాయని కాంగ్రెస్ నేత, లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒక్క కేసులో కూడా దోషులు ఎవరో తేలలేదని అన్నారు. నీట్ పేపర్ లీక్ ఉదంతంపై ఉద్యమిస్తున్న యువతకు మద్దతుగా రాహెల్ గాంధీ బుధవారం ఏర్పాటు చేసిన పత్రికాసమావేశంలో కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థ మొత్తం రిగ్గింగ్ బారిన పడిందని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పనితీరు అసమర్థంగా, అవినీతిమయంగా ఉందని ఆరోపించారు. ఆయన రాజీనామా చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఆయన రాజీనామాకు విద్యార్థులు పట్టుబడుతున్నారని, ఇది సరైన డిమాండేనని వ్యాఖ్యానించారు. ఈ దుస్థితికి ప్రతిబింబంగా మారిన ధర్మేంద్ర ప్రధాన్ తప్పుకోవాల్సిందేనని తేల్చి చెప్పారు. గత పదేళ్లల్లో సుమారు 152 పేపర్ లీక్ ఉదంతాలు వెలుగు చూశాయి. అంటే.. సగటున వారానికి ఒక పేపర్ లీక్ జరిగింది. కోట్ల మంది విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడింది. కానీ ఒక్క కేసులో కూడా దోషులెవరో తేలలేదు. ఇలా ఎందుకు జరిగిందని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఒకప్పుడు దేశానికి సంపదగా ఉన్న విద్యారంగం ఎన్డీయే పాలనలో ధ్వంసమైందని రాహుల్ గాంధీ ఆరోపించారు. పేద, మధ్యతరగతి వర్గాలకు విద్య భారంగా మారిందని చెప్పారు. కోచింగ్‌పై నీట్ అభ్యర్థుల వార్షిక ఖర్చు రూ.1.32 లక్షల కోట్లని అన్నారు. ఇది విద్యారంగం వార్షిక బ్జడెట్ రూ.1.42 లక్షల కోట్లకు దాదాపు సమానమని వ్యాఖ్యానించారు. సంపన్నుల కోసమే ఉద్దేశించిన ఈ వ్యవస్థలో పేదలకు స్థానం లేదని అన్నారు. సోమవారం నిరసనల సందర్భంగా విద్యార్థులపై లాఠీ చార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధాని మోదీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పాల్సిందేనని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. విద్యార్థుల విషయంలో ఏం జరుగుతోంది. పారదర్శకమైన విద్యా వ్యవస్థ కావాలని యువత కోరుతోంది. కానీ, ఈ ప్రభుత్వం శాంతియుతంగా నిరసనలు చేస్తున్న వారిపై లాఠీఛార్జ్ చేయించింది. మధ్యతరగతి కుటుంబాలకు చదువు ఆర్థిక భారంగా మారింది. విద్యపై రూ.1.4లక్షల కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు కేంద్రం చెబుతోంది. కానీ, గత దశాబ్ద కాలంలో దేశవ్యాప్తంగా 152 పరీక్షల పత్రాలు లీక్ అయ్యాయి. దీని వల్ల 7.50కోట్ల మంది విద్యార్థులు నష్టపోయారు. విద్యార్థులు ఎంత బాధపడుతున్నా.. ఈ ప్రభుత్వం లెక్కచేయట్లేదు. ఈ పేపర్ లీకేజీ ఘటనల్లో ఇప్పటివరకు శిక్షపడిన నేరస్థుల సంఖ్య సున్నా అని రాహుల్ విమర్శించారు. దేశ యువతకు ఉద్యోగాలు లేవు. విద్యార్థుల ఆశలు, ఆకాంక్షలను ఈ ప్రభుత్వం నాశనం చేస్తోంది. మన దేశంలో చైనా వస్తువుల సంఖ్య పెరిగింది. పరిశ్రమలు మతపడుతున్నాయి. బ్యాంకులను బడా వ్యాపారులు లూటీ చేస్తున్నారు. ఏఐ వల్ల కార్పొరేట్ రంగంలో ఉద్యోగాలు పోతున్నాయి. కేంద్రం విధానాల వల్ల పేదలు, విద్యార్థులు నష్టపోతున్నారు. విద్యార్థులంటే మనకు శత్రువులు కాదు. ఈ దేశ భవిష్యత్తు అన్న విషయం కేంద్రం గుర్తుంచుకోవాలని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రిగా ధర్మేంద ప్రధాన్ పూర్తిగా విఫలమయ్యారు. లీకేజీకి బాధ్యత వహిస్తూ ఆయన రాజీనామా చేయాలని యువత డిమాండ్ చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి జవాబుదారీతనాన్ని యువత కోరుకుంటోంది. ఆందోళన చేస్తోన్న యువతపై దాడి చేసిన వారికి శిక్ష పడాలని కోరుతోంది. ఇక, ఈ వైఫల్యాలకు గానూ ప్రధాని క్షమాపణలు చెప్పాలని వారు కోరుతున్నారు. విద్యార్థుల డిమాండ్లకు మేం పూర్తి మద్దతు ప్రకటించాం అని రాహుల్ వెల్లడించారు. విద్యార్థుల ఆందోళనను మేం రాజకీయాలకు వాడుకోవట్లేదు. ప్రతిపక్ష నేతగా ప్రజల గళం వినిపించడం నా బాధ్యత. దీనిపై పార్లమెంట్‌లో మాట్లాడేందుకు కేంద్రం అవకాశం ఇవ్వట్లేదు. అందుకే విద్యార్థులకు మద్దతుగా వీధుల్లోకి వచ్చాం. నిన్న నిరసనల్లో నా పట్ల జరిగిన దానికి బాధపడటం లేదు. విద్యార్థులకు జరుగుతోన్న నష్టం విషయంలోనే బాధగా ఉంది. పరీక్షల విధానంలో మార్పులు రావాలి. ప్రజల కోసం ఎన్ని దెబ్బలు తినేందుకైనా నేను సిద్ధం అని కాంగ్రెస్ ఎంపీ తెలిపారు




# ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు చేయడమే ధ్యేయం

## బిఆర్ఎస్ నాయుకురాలు - మురారి స్మితా కోటేష్ గౌడ్

సికింద్రాబాద్, జూలై 22(వార్త వేదిక సూర్య)



ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు చేయడమే ధ్యేయమని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ అన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ పరిధిలోని బిఎల్ఓ అఖిల తో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ అవగాహన పోస్టర్లను అతికించారు. అలాగే కాలనీలు, అపార్ట్‌మెంట్ సముదాయాలను సందర్శించి ఓటరు గుర్తింపు కార్డు వివరాలను ధృవీకరించారు. కొత్త ఓటరు నమోదు, ఓటరు వివరాల సవరణ, చిరునామా మార్పులు, ఇతర ఎన్నికల సేవలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి అర్హ పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకోవడంతో పాటు వివరాలను సరిచూసుకోవాలని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని ఆమె పేర్కొన్నారు.



# అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయం : బిఆర్ఎస్ నాయకులు - రాజేష్

సికింద్రాబాద్, జూలై 22(వార్త వేదిక సూర్య)

అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయమని బౌద్ధనగర్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేష్ అన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా అర్హత ఉన్న ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించడమే ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని బిఆర్ఎస్ నాయకులు రాజేష్ తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల సవరణ, చిరునామా మార్పు, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచారు. ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను ధృవీకరించి, అవసరమైన మార్పులు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భరత్, నితీష్, బకర్, ముజఫర్, ఇమ్రాన్, బకీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆదేశాలతో బాబుల్ రెడ్డి నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

రాజేంద్రనగర్, జులై 22 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆదేశాలతో కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. ఈ రహదారి నిర్మాణంతో స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందనుంది.

ఈ సందర్భంగా సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగు తున్నాయని తెలిపారు. బాబుల్ రెడ్డి నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత స్థానికుల రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నా యని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోమ శ్రీనివాస్ గుప్త కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు దనుంజయ్, ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, బొడ్డు ఓంప్రకాశ్, కె. శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, కృష్ణ, పోతురాజ్ మల్లేష్, నాగరాజు, జగన్, సందీప్, మల్లేష్, రవి, రాయుడు, సునీల్‌తో పాటు బస్తీ వాసులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా బాబుల్ రెడ్డి నగర్‌లో శ్రీ అచల గురు ఆశ్రమం నూతన స్లాబ్ నిర్మాణానికి పూజలు

రాజేంద్రనగర్, జులై 22 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బాబుల్ రెడ్డి నగర్‌లో ఉన్న శ్రీ అచల గురు ఆశ్రమం వద్ద సుమారు రూ.4 లక్షల వ్యయంతో నూతన స్లాబ్ నిర్మాణాన్ని ప్రముఖ సామాజిక సేవకుడు సోమ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఆశ్రమ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలను, నిర్వాహకులను ఎమ్మెల్యే అభినం దించారు. ఈ కార్యక్రమంలో ధనంజయ్, ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, సందుల హనుమంత్ సాగర్, సందుల నారాయణ సాగర్, పోతురాజు మల్లేష్, రాములు, జక్కలపల్లి వెంకటయ్య, మణెమ్మ, కాళిదాస్, వి. మల్లేష్, బొడ్డు ఓం ప్రకాష్, లక్ష్మారెడ్డి, పల్లపు జగన్, ఏ.టి. నాగరాజు, డి. కృష్ణ, దుర్గాప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, హనుమంత్ సాగర్, కె.ఎస్. రెడ్డి, విజయలక్ష్మి, శోభా, రవి ముదిరాజ్, పవన్, సోమ సందీప్, రాయుడు దినేష్, నవీన్, ఎం. శ్రీనివాస్, రాము, వల్లకొండ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు బిగ్ షాక్.. బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

రాజేంద్రనగర్, జులై 22 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రాజేంద్రనగర్ నియోజకవర్గం బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, ఖానాపూర్ (కోకాపేట డివిజన్, నర్సింగ్) గ్రామానికి చెందిన పెద్దపులి కిషన్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ చేరికలతో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలగోని బాలరాజు గౌడ్‌పై తప్పుడు ప్రచారాలు మాని.. నక్షా చూసి మాట్లాడాలి

**పట్టేదారు వారసుడు సుమన్ గౌడ్**

**రాజకీయ కుట్రలతోనే లేనిపోని అబండాలు: సుమన్ గౌడ్ ఆగ్రహం**

**ఒరిజినల్ బ్లూ ప్రింట్ ప్రకారం అక్కడ ఉన్నది 25 అడుగుల రోడ్డే!**

**132 ప్లాట్ల లేఅవుట్‌లో 25 శాతం వాటా ఇంకా తమ వద్దే ఉంది..**




ఘట్ కేసర్, జులై 22 (వార్త వేదిక సూర్య ) :



అన్నోజిగూడ సర్వే నెంబర్ 92కి సంబంధించిన భూ వ్యవహారంలో బాలగోని బాలరాజు గౌడ్‌పై కావాలని కొందరు స్థానిక నాయకులు, స్వార్థపరులు రాజకీయంగా దెబ్బతీయాలని కుట్రలు పన్నుతున్నారని, లేనిపోని తప్పుడు ఆరోపణలు గుప్పిస్తున్నారని పట్టేదారు బాలగోని రాజయ్య వారసుడు బాలగోని సుమన్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాలు తెలుసుకోకుండా, ఎలాంటి ఆధారాలు లేకుండా అబద్ధపు ప్రచారాలతో పూట గడుపుతున్నారని ఆయన మండిపడ్డారు. బుధవారం వారి నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఒరిజినల్ బ్లూప్రింట్ కాపీలను మీడియాకు చూపిస్తూ సుమన్ గౌడ్ మాట్లాడారు.. అన్నోజిగూడలోని సర్వే నెంబర్ 92లో గతంలో గ్రామపంచాయతీ అనుమతితో వేసిన లేఅవుట్‌లో 132 ప్లాట్లను చేశామని, అందులో 25 అడుగుల రోడ్డు మాత్రమే ఉందని సుమన్ గౌడ్ స్పష్టం చేశారు. కానీ కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం 25 అడుగుల రోడ్డును 40 అడుగుల రోడ్డంటూ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను, ప్లాట్ల కొనుగోలుదారులను దారి మళ్లిస్తున్నారని ఆరోపించారు. ఆరోపణలు చేసేవాళ్ల దగ్గర ఎలాంటి అసలు లేఅవుట్ కాపీలు లేవని, ఒరిజినల్ బ్లూప్రింట్ పత్రాలు తమ వద్దే భద్రంగా ఉన్నాయని ఆయన తెలిపారు.

**బాలరాజు గౌడ్‌ని రాజకీయంగా దెబ్బతీసే కుట్ర!**

న్యాయంగా, చట్టబద్ధంగా పోరాడుతున్న బాలగోని బాలరాజు గౌడ్ ప్రజాదరణను ఓర్వలేక, ఆయన ఎదుగుదలను అడ్డుకోవాలనే దురుద్దేశంతోనే కొంతమంది స్థానిక నాయకులు వెనుక ఉండి ఈ కుట్రలకు తెరలేపారని సుమన్ గౌడ్ విమర్శించారు. లేఅవుట్‌లో ఇంకా 25 శాతం వాటా తమ వద్దే ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. అక్రమాలను ఎదుర్కొంటూ, న్యాయం వైపు నిలబడినందుకే బాలరాజు గౌడ్‌పై బౌన్సర్లని, రౌడీషీటర్ అని లేనిపోని ముద్రలు వేస్తూ ఆయన మంచితనాన్ని, ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని సుమన్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సత్యం ఎప్పుడూ గెలుస్తుందని, చట్టబద్ధమైన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, తప్పుడు ప్రచారాలు చేసే వారికి తగిన రీతిలో బుద్ధి చెబుతామని ఈ సందర్భంగా సుమన్ గౌడ్ ఘాటుగా హెచ్చరించారు.

# ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్‌ను ఖండించిన టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పర్వతాల రాజేందర్

రాజేంద్రనగర్, జులై 22 ( వార్త వేదిక సూర్య ) :

ఢిల్లీలో నీట్ పరీక్షకు సంబంధించిన అవకతవకలు, ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణలపై న్యాయం కోరుతూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆర్గనైజింగ్ సెక్రటరీ పర్వతాల రాజేందర్ తీవ్రంగా ఖండించారు. శాంతియుత నిరసన వ్యక్తం చేయడం విద్యార్థుల రాజ్యాంగబద్ధమైన హక్కు అని ఆయన పేర్కొన్నారు. తమ భవిష్యత్తు కోసం న్యాయం కోరుతున్న విద్యార్థులపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, వారి గొంతును అణచివేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని అన్నారు. విద్యార్థుల సమస్యలను అణచివేయకుండా, వారి ఆందోళనలను కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి పారదర్శకమైన, న్యాయమైన పరిష్కారం చూపాలని ఆయన కోరారు. జాతీయ స్థాయి పరీక్షల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరఫున ఢిల్లీలో న్యాయం కోసం పోరాడుతున్న విద్యార్థులందరికీ పూర్తి సంఘీభావం, మద్దతు ప్రకటిస్తున్నట్లు పర్వతాల రాజేందర్ తెలిపారు. నీట్ పరీక్షకు సంబంధించిన అన్ని ఆరోపణలపై నిష్పక్షపాత, పారదర్శక విచారణ చేపట్టాలి. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌పై స్వతంత్ర విచారణ జరపాలి. బలప్రయోగానికి బాధ్యులైన అధికారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే సమగ్ర సంస్కరణలు అమలు చేయాలి. విద్యార్థుల డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం సాను కూలంగా పరిగ ణించి, వారితో చర్చలు జరిపి న్యాయమైన పరిష్కారం చూపాలని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ శాంతియుత నిరసన హక్కును గౌరవించాలని పర్వతాల రాజేందర్ విజ్ఞప్తి చేశారు.

# ఎన్ఐఆర్‌డీపీఆర్‌కు ఎన్‌సీవీఈటీ అవార్డింగ్ బాడీ (డ్యూయల్)గా గుర్తింపు



రాజేంద్రనగర్, జులై 22 ( వార్త వేదిక సూర్య ) :

జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీ రాజ్ సంస్థ (ఎన్ఐఆర్‌డీపీఆర్)కు జాతీయ వృత్తి విద్యా మరియు శిక్షణ మండలి (ఎన్‌సీవీఈటీ) అవార్డింగ్ బాడీ (డ్యూయల్) గా గుర్తింపు లభించింది. ఈ మేరకు జూలై 21న న్యూఢిల్లీలో రెండు సంస్థల మధ్య అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

ఈ గుర్తింపుతో ఎన్ఐఆర్‌డీపీఆర్ తన ఆమోదిత అర్హతలకు అనుగుణంగా స్వయంగా నిర్వహించే క్యాంపస్‌లు, శిక్షణా కేంద్రాల్లో శిక్షణ పొందిన అభ్యాసకులకు శిక్షణ, మూల్యాంకనం, ధ్రువీకరణ, సర్టిఫికెట్లు ప్రదానం చేసే అధికారాన్ని పొందింది.

ఈ కార్యక్రమానికి నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి, ఎన్‌సీవీఈటీ కార్యనిర్వాహక సభ్యుడు నిరంజన్ కుమార్ సుధాన్సు అధ్యక్షత వహించారు. ఎన్‌సీవీఈటీ గుర్తింపు విభాగం డైరెక్టర్ లెఫ్టినెంట్ కల్నల్ విక్రమ్ సింగ్ భాటి, పర్యవేక్షణ విభాగం డైరెక్టర్ లెఫ్టినెంట్ కల్నల్ సౌరభ్ ఎస్. బిష్ట్, ఎన్ఐఆర్‌డీపీఆర్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ అండ్ దూర విద్యా కేంద్రం అధిపతి డాక్టర్ జ్యోతిస్ సత్యపాలన్, డీడీయూ--జీకేవై రిసోర్స్ సెల్ శిక్షణ, అభివృద్ధి విభాగం డైరెక్టర్ డాక్టర్ సంధ్యా గోపకుమారన్ తదితరులు హాజరైయ్యారు.

ప్రారంభ దశలో ఇండస్ట్రియల్ జనరల్ పెస్ట్ మేనేజ్‌మెంట్ టెక్నీషియన్ అర్హత, పంచాయతీల ద్వారా సొంత వనరుల ఆదాయ సృష్టి, సమీకరణపై మైక్రో క్రెడెన్షియల్ కోర్సులకు ఎన్‌సీవీఈటీ ఇప్పటికే ఆమోదం తెలిపింది. గ్రామీణ యువతకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్య శిక్షణలు, స్వయం సహాయక సంఘాల కోసం వ్యవస్థాపకత ఆధారిత కోర్సులు, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల సిబ్బందికి వృత్తి నైపుణ్య కోర్సులను త్వరలో ప్రారంభించ నున్నట్లు ఎన్ఐఆర్‌డీపీఆర్ వెల్లడించింది.



# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్-చైర్మన్‌గా సోమ శ్రీనివాస్ గుప్త నియామకం

రాజేంద్రనగర్, జులై 22 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ 2026--2028 సంవత్సరాల నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేడాన్ డివిజన్ బాబుల్ రెడ్డి నగర్‌కి చెందిన సోమ శ్రీనివాస్ గుప్తను మహాసభ రాజకీయ కమిటీ వైస్-చైర్మన్గా నియమిస్తూ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, మహాసభ అభివృద్ధి, ఆర్యవైశ్యుల ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రగతి కోసం చేపట్టే కార్యక్రమాల్లో సోమ శ్రీనివాస్ గుప్త చురుకైన పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే మహాసభ సభ్యత్వ విస్తరణతో పాటు సంఘ ఐక్యతను బలోపేతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. నియామకంపై సోమ శ్రీనివాస్ గుప్త హర్షం వ్యక్తం చేస్తూ, తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతి కోసం మహాసభ లక్ష్యాల సాధనకు పూర్తి స్థాయిలో సేవలు అందిస్తానని తెలిపారు.

# శంషాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

## ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

రాజేంద్రనగర్, జులై 22 ( వార్త వేదిక సూర్య ) :

శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ శివారులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. మద్యం మత్తులో కారు నడిపిన యువకుడు ముందుగా వెళ్తున్న లారీని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో కారులోని ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడి ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న శంషాబాద్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి కేసు నమోదు చేశారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

# పెరిగిన ఇంధన, నిత్యావసర ధరలకు అనుగుణంగా చార్జీలు పెంచాలి: శంషాబాద్‌లో ఓలా, ఉబర్, స్విగ్గి డ్రైవర్ల భారీ ధర్నా

రాజేంద్రనగర్, జులై 22 ( వార్త వేదిక సూర్య ) :



పెరిగిన డీజిల్, ఇంధన ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు, జీవన వ్యయం దృష్ట్యా రైడ్, డెలివరీ చార్జీలను వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తూ శంషాబాద్ ఫ్లైఓవర్ కింద ఓలా, ఉబర్, స్విగ్గి సంస్థలకు చెందిన క్యాబ్ డ్రైవర్లు, డెలివరీ బాయ్స్ భారీ ధర్నా చేపట్టారు.

ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ ప్రస్తుతం వస్తువుల ధరలు, వాహనాల నిర్వహణ ఖర్చులు, ఇంధన వ్యయం గణనీయంగా పెరిగాయని, అయితే తమ ఆదాయం మాత్రం పెరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబడికంటే ఖర్చులే ఎక్కువగా ఉండటంతో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందన్నారు. కంపెనీ యాజమాన్యాలు లాభాలకే పరిమితం కాకుండా డ్రైవర్ల శ్రమను గుర్తించాలని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ప్రయాణ చార్జీలు, డెలివరీ రేట్లను వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. అలాగే డ్రైవర్ల సంక్షేమం కోసం బీమా, భద్రత, ఇతర సంక్షేమ చర్యలను అమలు చేయాలని ఓలా, ఉబర్, స్విగ్గి సంస్థలను కోరారు. సమస్యలు పరిష్కరించే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని హెచ్చరించారు.

# పాపిరెడ్డి నగర్ లో అక్రమ వాటర్ ప్లాంట్ ల పై అధికారుల కోరడా

## హర్షం వ్యక్తం చేసిన కాలనీ కమిటీ అధ్యక్షులు చంద్రారెడ్డి

కూకట్ పల్లి జూలై 22 (వార్త వేదిక సూర్య) :



ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లో గత కొన్ని సంవత్సరాలుగా అక్రమంగా నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్లను బుధవారం అధికారులు సీజ్ చేశారు. తవాని ల్దారంగా బాధ్యతలు చేపట్టిన శరత్ కుమార్ ఆదేశాల మేరకు అధికారులు అక్రమ వాటర్ ప్లాంట్లకు నోటీసులు జారీ చేసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా అక్రమ వాటర్ ప్లాంట్ నిర్వాహాకులకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఇదే పద్ధతి పునరావృతమైతే చట్టపరంగా జైలు శిక్ష తప్పదని తెలిపారు.

**అధికారుల చర్యలపై హర్షం వ్యక్తం చేసిన కాలనీ అధ్యక్షుడు చంద్రారెడ్డి**

గత కొంతకాలంగా కాలనీ కమిటీ ఆధ్వర్యంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. వాటర్ ప్లాంట్లను సీజ్ చేసి భూగర్భ జిల్లాల రక్షణ కోసం కృషి చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భూగర్భ జలాలను భావితరాలకు అందించవలసిన బాధ్యత అందరిపై ఉంటుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే అరకపూడి గాంధీ సహకారంతో బస్తీ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భగవంతు రెడ్డి, నరసింహులు ముదిరాజ్, సిహెచ్ సత్యనారాయణరెడ్డి, బాల్ రెడ్డి, తాటి కిరణ, పి శంకర్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీకాంత్, వీరబాబు, సుజిత్, శివ, ప్రకాష్ రెడ్డి, వసీం, వనం ఆంజనేయులు, అరుణ లక్ష్మి, లక్ష్మమ్మ, సులోచన తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 64
గురువారం
23, జులై 2026

## కాటేదాన్‌లో శ్రీ వారాహి దేవి నవరాత్రుల మహా పూజా కార్యక్రమాలు రేపటి నుంచి ప్రారంభం

**రాజేంద్రనగర్, జులై 22 ( వార్త వేదిక సూర్య ) :**
ఆషాఢ గుప్త నవరాత్రుల సందర్భంగా శ్రీ వారాహి దేవి నవరాత్రుల తొమ్మిదవ రోజు మహా పూజా కార్యక్రమాలు జులై 23 సాయంత్రం 6 గంటల నుంచి ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, విశేష పూజలు, హోమాలు, మహా మంగళహారతి, తీర్థప్రసాదాల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వారాహి దేవి దివ్య అనుగ్రహాన్ని పొందుతూ తీర్థప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమాలు రాజేంద్రనగర్ పరిధిలోని కాటేదాన్ టి.ఎన్.జి.ఎస్. కాలనీ, మణికంఠ హిల్స్‌లో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించ బడనున్నాయి. పూజా కార్యక్రమాల్లో పాల్గొనదలచిన భక్తులు 9391018367, 9391001243, 8639339702, 9603730681 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## స్వర్గీయ నీరుడు విట్టలయ్య 10వ వర్ధంతి సందర్భంగా ఘనంగా సేవా కార్యక్రమాలు

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ తొలి శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్**

**రాజేంద్రనగర్, జులై 22 ( వార్త వేదిక సూర్య ) :**



కిస్మత్‌పూర్ గ్రామానికి చెందిన స్వర్గీయ నీరుడు విట్టలయ్య 10వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మారకార్థం పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ తొలి శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా విట్టలయ్య కుమారులు పోచయ్య, శ్రీశైలం, శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అనాథాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. అలాగే కిస్మత్‌పూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు, షూస్, పండ్లను పంపిణీ చేసి విద్యార్థులను ప్రోత్సహించారు. స్వర్గీయ నీరుడు విట్టలయ్య భారత సైన్యంలో సేవలందించి పదవీ విరమణ పొందిన మాజీ సైనికుడు. దేశసేవతో పాటు సమాజసేవ పట్ల ఆయనకున్న అంకితభావం, క్రమశిక్షణ, సేవా దృక్పథం అందరికీ ఆదర్శప్రాయమని పలువురు కొనియాడారు. ఆయన ఆశయాలను సజీవంగా ఉంచేందుకు కుటుంబ సభ్యులు గత పదేళ్లుగా ప్రతి వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయశ్రీ--సదానంద్, గండిపేట మండల ఎంఈవో వెంకటేశ్వర్లు, రాజేంద్రనగర్ ఎస్సై రాఘవేందర్, ప్రధా నోపాధ్యాయురాలు అమృత, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, విశ్రాంత ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొని నీరుడు విట్టలయ్యకు ఘన నివాళులు అర్పించారు.

## నల్గొండలో 24న మినీ జాబ్ మేళా

**నల్లగొండ బ్యూరో, జులై 22 (వార్తా వేదిక సూర్య )**
నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 24న ఉదయం 10:30 గంటలకు నల్గొండలోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి పి. సాహితి తెలిపారు.
ఎస్సెస్సీ, ఐటీఐ, డిగ్రీ, బీఎస్సీ (కెమిస్ట్రీ), ఎంఎస్సీ, బీఎస్సీ నర్సింగ్, ఫార్మసీ చదివిన 18 నుండి 35 ఏళ్ల అభ్యర్థులు అర్హులు. ఎంపికైన వారికి నెలకు రూ.10,000 నుంచి రూ.25,000 వరకు వేతనం ఉంటుంది. ఆసక్తి గలవారు తమ బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు. వివరాలకు 0868-2233362, 7893420435 నంబర్లలో సంప్రదించవచ్చు.

## చందంపేట పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్.

**దేవరకొండ జూలై 22 ( వార్త వేదిక సూర్య ):-**
జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీల కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ బుధవారం దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని చందంపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు
ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన ఎస్పీ గారు స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ, కేసుల నమోదు విధానం, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ ఆస్తుల సంరక్షణ, సిబ్బంది హాజరు రిజిస్టర్లు, ఆయుధాల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ నమోదులు, డిజిటల్ రికార్డుల నిర్వహణ, పోలీస్ సిబ్బందికి అందజేసిన కిట్ల వినియోగం తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు
అనంతరం పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎస్పీ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, మహిళలు మరియు చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నివారణ, దొంగతనాల అరికట్టడం, రోడ్డు భద్రత చర్యలు, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల అమలు వంటి అంశాలపై చర్చించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సత్వరమే స్వీకరించి చట్టబద్ధంగా పరిష్కరించాలని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటూ ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించాలని సూచించారు
విలేజ్ పోలీస్ ఆఫీసర్ (వీపీ ఓ ) వ్యవస్థ గ్రామస్థులతో మరింత సమన్వయంతో పనిచేస్తూ పోలీసులపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు కృషి చేయాలని, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే గ్రామాలు, ప్రధాన కూడళ్లు, వ్యాపార సముదాయాలు ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు పెంపొందించడం ద్వారా నేరాల నియంత్రణకు సమర్థవంతమైన సహకారం అందుతుందని తెలిపారు
రాత్రి గస్తీ వ్యవస్థను మరింత పటిష్టంగా అమలు చేయడం, బీట్ అధికారుల పనితీరును నిరంతరం పర్యవేక్షించడం, పెండింగ్ వారెంట్లను వేగవంతంగా అమలు చేయడం, రౌడీ షీటర్లు మరియు అనుమానిత వ్యక్తుల కదలికలపై నిఘా కొనసాగించడం, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

# ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై బెదిరింపులకు పాల్పడితే చర్యలు తప్పవు

**ట్రెస్మా నాయకులకు మల్కాజిగిరి సిపి సుమతి హామీ**

**కుత్బుల్లాపూర్, జూలై 22 (వార్త వేదిక సూర్య):**
ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై బెదిరింపులకు పాల్పడితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి ట్రెస్మా నాయకులకు హామీ ఇచ్చారు. బుధవారం ప్రైవేట్ పాఠశాల పై జరుగుతున్న దౌర్జన్యాలను నిరోధించాలని కోరుతూ ట్రెస్మా నాయకులు పోలీస్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. విద్యార్థి సంఘాల పేరుతో, కుల సంఘాల పేరుతో, ఆర్టిఐ యాక్టివిస్టుల పేరుతో పాఠశాల నిర్వాహకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ట్రెస్మా నాయకులు కమిషనర్ సుమతి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆమె సంఘాల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసిన వెంటనే



పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సంఘం సభ్యులకు సూచించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాల యజమాన్యాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు ఆంజనేయులు, ఉప్పల్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, కిరణ్ కుమార్ రెడ్డి, ఉపేందర్, పాఠశాల కరస్పాండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతి



**వేతనాల పెంపు, జీవో నెంబర్ 6 సవరణకు ఏఐటీయూసీ డిమాండ్**

**రాజేంద్రనగర్, జులై 22 ( వార్త వేదిక సూర్య ) :**
తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ ౘ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కే. ఏసురత్నం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి సచివాలయంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి మున్సిపల్ కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికుల వేతనాల పెంపు అంశాన్ని ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.
రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 6 వల్ల మున్సిపల్ కార్మికులకు అన్యాయం జరుగుతుందని మంత్రికి వివరించినట్లు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, ఇతర మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ప్రస్తుతం అందుతున్న వేతనాల కంటే కొత్త జీవోలో తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్మిక శాఖ పరిధిలోని సమస్యలపై యూనియన్ నాయకులతో ప్రభుత్వ చర్చలకు ఏర్పాట్లు చేయాలని సచివాలయ లా సెక్రటరీ పాపిరెడ్డికి మంత్రి ఆదేశాలు ఇచ్చినట్లు యూనియన్ నాయకులు తెలిపారు.

## చలో లోక్ భవన్ నిరసన కార్యక్రమానికి తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

**కూకట్ పల్లి జూలై 22 (వార్త వేదిక సూర్య)**
విద్యార్థుల సమస్యలపై గళం విప్పుతూ ఢిల్లీలో ప్రధానమంత్రి నివాసం వద్ద శాంతియుత ధర్నా నిర్వహించిన ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఝూ×జజ) పిలుపు మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన “చలో లోక్ భవన్” నిరసన కార్యక్రమం విజయవంతంగా జరిగింది.
ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారి ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ నుండి లోక్ భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, టీపీసీసీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ బండి రమేష్ గారి సారథ్యంలో కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ మరియు డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా



బండి రమేష్ గారు మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న రాహుల్ గాంధీ గారిని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. విద్య, ఉపాధి, యువత భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలను లేవనెత్తే ప్రతి గొంతును అణచివేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం దురదృష్టకరమని విమర్శించారు. దేశంలోని విద్యార్థులు, యువతకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతంగా కొనసాగిస్తుందని బండి రమేష్ గారు స్పష్టం చేశారు.

# అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం




**సామ్రాజ్యవాదంతో దేశాలపై విరుచుకుపడుతున్న అమెరికా**

**-ఎండి జహంగీర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు**

**భువనగిరి టౌను జూలై 22 వార్తా వేదిక సూర్య**
అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. బుధవారం భువనగిరి జిల్లా కేంద్రంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన అమెరికా సామ్రాజ్యవాదం సవాళ్లు అనే అంశంపై నిర్వహించిన ప్రాంతీయ సదస్సులో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అమెరికా తన సామ్రాజ్యవాద కాంక్షతో ఇతర దేశాలతో యుద్ధం చేస్తున్నారని విమర్శించారు. యుద్ధం వల్ల అన్ని దేశాలపై ధరల ప్రభావం పడుతుందని చమురు ధరలు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలపై భారాలు పడతాయన్నారు. సామ్రాజ్యవాద కాంక్షతో ఇతర దేశాలపై అధికారం చలాయించడం కోసం యుద్ధాలను ప్రేరేపిస్తూ ఇరాన్ ఇజ్రాయిల్ లాంటి దేశాలపై ప్రత్యక్ష దాడికి దిగుతూ దేశాల సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని కుట్ర అమెరికా చేస్తుందని అమెరికా చేస్తున్న యుద్ధంపై భారత ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వీడాలని అమెరికా సామ్రాజ్యవాదం దేశం మీద మరింత పెరుగుతుందని మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అదాని అంబానీ లాంటి సంస్థలకు రాయితీలను కల్పిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను నిరుగార్చుతూ నిరుద్యోగాన్ని పెంచుతూ, రైతాంగాన్ని దివాలా తీస్తూ పరిపాలన సాగిస్తున్నాడని, అమెరికా భారతదేశం మీద అనేక విధాలుగా సుంకాల పేరుతో పన్నులు పెంచుతున్న కనీసం నోరు మెదపకుండా ఉన్నాడని, రష్యా నుండి చమురు కొనుగోలు చేయకూడదని ఆంక్షలు విధిస్తున్న మోడీ ప్రభుత్వం ఎలాంటి ఖండన ఇవ్వకపోవడం విడ్డూరమని వారు అన్నారు. అదేవిధంగా మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో రోజురోజుకు ధరలు పెరుగుతున్నాయి, నిరుద్యోగం పెరిగింది, ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే విధానాలను తీసుకొచ్చి వ్యవసాయ కూలీల పొట్టగొట్టాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని దీనికి తోడుగా గ్రామాలలో 125 రోజులు పని కల్పిస్తున్నామని తప్పుడు ప్రచారాలు చేసుకుంటుందని వారు అన్నారు. రానున్న కాలంలో ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే ప్రయత్నం బిజెపి చేస్తుందని, అదేవిధంగా విద్యుత్ సవరణ బిల్లును తీసుకొచ్చి పేదవాడికి విద్యుత్ భారాన్ని మరింత పెంచే విధంగా మోడీ ప్రభుత్వ విధానం ఉందని, పేద మధ్యతరగతి ప్రజలకు ఇవ్వని రాయితీలు పెట్టుబడుదారులకు కాంట్రాక్టర్లకు ఇస్తున్నాడని వారు అన్నారు. గతంలో నల్ల చట్టాలను తీసుకురావడం రైతుల పోరాటంతో రైతాంగానికి మద్దతు ధరను ఇస్తామని చెప్పి నూతనంగా విత్తన చట్టాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాడని దీని ద్వారా వ్యవసాయ రంగం దివాళ తీసే అవకాశాలు ఉన్నాయని వారు అన్నారు. కార్మికుల పొట్టకొట్టే లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక వర్గంపై మరింత పని ఒత్తిడిని పెంచాలని బిజెపి చూస్తుందని వారన్నారు. బీహార్ రాష్ట్రంలో ఓట్ల తొలగింపు చేసి అధికారంలోకి రావడం జరిగిందని ఇదే పనిని ఇతర రాష్ట్రాలలో చేయాలనే ప్రయత్నం బిజెపి చేస్తుందని సిబిఐ, ఈడిని తన గుప్పెట్లో ఉంచుకొని రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని తప్పుడు ఆర్థిక విధానాలు అనుసరిస్తూ మతోన్మాదాన్ని పెంచడం లాంటి పనులు బిజెపి చేస్తుందని వారు అన్నారు. వీరితోపాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ మల్లారెడ్డి చిన్నయ్య బట్టు రామచంద్రయ్య శ్రీనివాసచారి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు కల్లూరి మల్లేశం దాసరి పాండు జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ దయ్యాల నరసింహా గడ్డం వెంకటేష్ మండల కార్యదర్శులు పల్లెర్ల అంజయ్య పోతరాజు జహంగీర్ రేఖల శ్రీశైలం బండారు శ్రవణ్ నాయకులు గంధమల్ల మాతయ్య ఎదునూరి మల్లేష్ లింగయ్య ఈర్లపల్లి ముత్యాలు లావుడియా రాజు బుర్రు అనిల్ కొత్త లలిత తదితరులు పాల్గొన్నారు.







## కోతలు, శస్త్రచికిత్స లేకుండానే రోగికి విజయవంతమైన చికిత్స అందించిన యశోదా వైద్యులు

**ఆహారం మింగలేక ఇబ్బంది పడుతున్నారా?**

**అత్యాధునిక పి.ఓ.ఇ.ఎం చికిత్సతో అకాలేషియా కార్డియాకు శాశ్వత పరిష్కారం**

**నల్లగొండ బ్యూరో, జులై 22 (వార్తా వేదిక సూర్య )**
ఆహారం మింగడంలో ఇబ్బంది, తిన్న ఆహారం తిరిగి నోటికి రావడం, ఛాతీలో అసౌకర్యం, క్రమంగా బరువు తగ్గడం వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దని మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు సూచిస్తున్నారు. ఇవి అకాలేషియా కార్డియా అనే అరుదైన అన్నవాహిక వ్యాధికి సంకేతాలు కావచ్చని తెలిపారు. ఆధునిక గ్యాస్ట్రోఎంటరాలజీ సాంకేతికతలో భాగమైన పెర్-ఒరల్ ఎండోస్కోపిక్ మయోటమీ (పి.ఓ.ఇ.ఎం) ద్వారా ఎటువంటి పెద్ద శస్త్రచికిత్స, బాహ్య కోతలు లేకుండానే ఈ సమస్యకు సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యమవుతోందని వివరించారు. ఈ విషయాన్ని నిరూపించేలా నల్గొండకు చెందిన 52 ఏళ్ల మహిళకు ఇటీవల మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అత్యాధునిక పి.ఓ.ఇ.ఎం చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. కొంతకాలంగా ఆహారం మింగడంలో తీవ్ర ఇబ్బంది, తిన్న ఆహారం తిరిగి రావడం వంటి సమస్యలతో బాధపడుతున్న ఆమెకు నిర్వహించిన పరీక్షల్లో టైప్--2 అకాలేషియా కార్డియా ఉన్నట్లు గుర్తించారు. అనంతరం కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టు డా. కిషన్ నున్నావత్ నేతృత్వంలోని వైద్య బృందం నోటి ద్వారానే నిర్వహించే అత్యాధునిక ఎండోస్కోపిక్ విధానమైన పి.ఓ.ఇ.ఎం చికిత్సను విజయవంతంగా నిర్వహించింది. చికిత్స అనంతరం రోగి ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడి, ఆహారం మింగడం లో ఉన్న ఇబ్బందులు తొలగి మంచి ఆరోగ్యంతో కోలుకున్నారని వైద్యులు తెలిపారు. అకాలేషియా కార్డియాలో అన్నవాహిక దిగువ భాగంలోని కండరాలు సరిగా సడలకపోవడంతో ఆహారం కడుపులోకి వెళ్లకుండా అడ్డంకి ఏర్పడుతుందని డా. కిషన్ నున్నావత్ వివరించారు. గతంలో ఇలాంటి సమస్యలకు పెద్ద శస్త్రచికిత్స అవసరమయ్యేదని, ప్రస్తుతం పి.ఓ.ఇ ఎం సాంకేతికతతో ఎటువంటి బాహ్య కోతలు లేకుండానే అత్యల్ప జోక్యంతో చికిత్స అందించగలుగుతున్నామని తెలిపారు. ఈ విధానం ద్వారా రోగులకు తక్కువ నొప్పి, త్వరగా కోలుకోవడం, ఆసుపత్రిలో తక్కువ రోజులు ఉండాల్సి రావడం, దీర్ఘకాలికంగా మెరుగైన ఫలితాలు లభిస్తున్నాయని చెప్పారు. ఆహారం మింగడంలో ఇబ్బంది, తిన్న ఆహారం తిరిగి రావడం, కారణం లేకుండా బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే గ్యాస్ట్రోఎంటరాలజిస్టును సంప్రదించాలని సూచించారు. అత్యాధునిక థెరప్యూటిక్ ఎండోస్కోపీ, ఆధునిక గ్యాస్ట్రోఎంటరాలజీ సదుపాయాలు, అనుభవజ్ఞులైన నిపుణులతో అన్నవాహిక, జీర్ణాశయం, కాలేయం, క్లోమం, పేగులకు సంబంధించిన క్లిష్టమైన వ్యాధులకు ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందిస్తున్నామని మలక్‌పేట్ యశోదా హాస్పిటల్స్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. మరిన్ని వివరాలకోసం ఎ. వాసుకిరణ్ రెడ్డి -- 97057 71230 / 99499 98378 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## ఓటరు నమోదులో ఎలాంటి అవకతవకలకు తావు ఇవ్వొద్దు

**ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నల్లగొండ బ్యూరో, జులై 22 (వార్తా వేదిక సూర్య )**



ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులకు సూచించారు. నకిరేకల్ మండలం లోని నోముల గ్రామంలో సర్ ప్రక్రియ పై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో తప్పనిసరిగా నమోదయ్యేలా బి ఎల్ ఓ లు, బి ఎల్ ఏ లు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల నుండి అందిన ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఓటరు నమోదులో ఎలాంటి అవకతవకలకు తావు ఇవ్వొద్దని స్పష్టం చేశారు.
ఈ సమీక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు ఇఆర్ఓ లెవల్ కోఆర్డినేటర్ చామల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదగోని కొండయ్య, జిల్లా నాయకులు యాస కరుణాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్, పార్టీ నాయకులు, బి.ఎల్.ఓ లు, బి.ఎల్.ఏ లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా జౌళిశాఖ సహాయ సంచాలకులు పి. గోవిందయ్య ను కలిసిన దేవి చేనేత సహకార సంఘం పాలకవర్గం

**గట్టుప్పల.జులై 22.వార్త వేధిక సూర్య:**



నల్గొండ జిల్లా జౌళిశాఖ సహాయ సంచాలకులు పి. గోవిందాయ్య ను గట్టుప్పల దేవి చేనేత సహకర సంఘం నూతన పాలకవర్గం వారిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు. అనంతరం సంఘం అభివృద్ధి కి చేనేత కార్మికుల సంక్షేమనికి కృషి చేయాలని కోరారు.కలిసిన వారిలో అధ్యక్షుడు చెపురి ధనంజయ,ఉపాధ్యక్షుడు పులిపాటి వెంకటేశం, కార్యదర్శి గంజి వెంకటేశం,కోశాధికారి ఇడం వెంకటేశం,గడ్డం నర్సింహ, కర్నాటి రమేష్,ఇడం గోపయ్య,పెండెం శ్రీను, తదితరులు పాల్గొన్నారు




# రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం దారుణం

దేవరకొండ జూలై 22 (వార్త వేదిక సూర్య )

ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ అరెస్ట్ ను ఖండిస్తూ, నీట్ పేపర్ లీక్ కు బాధ్యత వహించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్ తో ధర్నా చేస్తున్న రాహుల్ గాంధీ ని అరెస్ట్ చేయడం జరిగింది దానికి నిరసనగా ఏఐసీసీ పిలుపుమేరకు, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ సూచన మేరకు ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య బద్ధంగా విద్యార్థులకు సంఘీభావంగా నీట్ పేపర్ లీకేజ్ కి వ్యతిరేకంగా పార్లమెంట్ లో తన గలాన్ని వినిపించడంతోపాటు బయట విద్యార్థుల పక్షాన ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్ విద్యార్థులకు జవాబుదారిగా ఉండాలని ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన చేసినటువంటి రాహుల్ గాంధీ గారిని అరెస్టు చేయడం దీనిని విద్యార్థి సంఘాలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి విద్యార్థులకు



సమాధానం చెప్పలేక ప్రభుత్వం అరెస్టులకు తిరగేసిందని మోదీ మొండి వైఖరిని నిరసిస్తూ దేవరకొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముకురోజు రాజు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి మరియు ప్రియాంక గాంధీ అక్రమ అరెస్టులు ఖండించడం జరిగింది, ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడ సైదులు , నేనావత్ మోతిలాల్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దుబ్బాచరణ్, పులిజాల వెంకటయ్య, నందోజు అంజి,తదితరులు పాల్గొన్నారు



## కరెంట్ కోతలపై రోడ్డు ఎక్కిన అన్నదాతలు

నల్గొండ టౌన్ జూలై 22 వార్త వేదిక సూర్య

నల్లగొండ తిప్పర్తి మండలం ఇండ్లూర్ గ్రామంలో కరెంట్ కోతలకు నిరసనగా రైతుల ఆందోళన సబ్ స్టేషన్ ఎదుట తిప్పర్తి – నకిరేకల్ రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి రాస్తారోకో. నిలిచిన వాహనాలు. కరెంట్ కోతలతో వరి నార్లు ఎండిపోతున్నాయని రైతులు ఆగ్రహం. కరెంట్ అధికారి నిర్లక్ష్యంతో అందుబాటులో ఉండరని, ఫోన్లు ఎత్తరని ఆరోపణ తిప్పర్తి మండలం ఎలక్ట్రికల్ ఏఈ అసలు ఉన్నారా అని రైతులు వాపోతున్నారు

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్,కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ జూలై 22 వార్త వేదిక సూర్య):-




చింతపల్లి మండల పరిధిలోని గోడకొండ్ల గ్రామానికి చెందిన నూకల వరలక్ష్మీ,భూషన్ యాదవ్ కుమారుడు మణిహరి జన్మదిన వేడుకలు ఎస్ ఎస్ కన్వేన్షన్ హాల్ లో జరుగగా అట్టి కార్యక్రమానికి హాజరై చిన్నారి ని ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి, బొడ్డు గోపాల్ గౌడ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి మార్చుకోవాలి

### బి ఆర్ ఎస్ కొండమల్లేపల్లి మాజీ మండల అధ్యక్షులు దస్రు నాయక్

దేవరకొండ జూలై 22 (వార్త వేదిక సూర్య):-



రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వైఖరిని మార్చుకోవాలని నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు దస్రు నాయక్ అన్నారు. మంగళవారం రోజు రాత్రి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత వేసవికాలంతో పోలిస్తే ఇప్పుడు ఉన్నటువంటి మందు రేట్లకు పెరగడం జరిగిందని దీంతో రైతులకు ఇబ్బందిగా మారిందని ఆయన అన్నారు రాష్ట్రంలో రైతులే కావాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి తీసుకువస్తే ఈరోజు రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరు మార్చుకుంటే టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలకు రాస్తారోలకు దిగుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగయ్య యాదవ్ సర్పంచులు దీప్లా నాయక్ కావటి వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ వెంకటయ్య శోభన్ బాబు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ముదిగొండ సామెల్ మృతి బాధాకరం

### -దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ జూలై 22 (వార్త వేదిక సూర్య ):-



దేవరకొండ మండలం కాచారం గ్రామానికి చెందిన ముదిగొండ సామెల్ మృతి ఎంతో బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం కాచారం గ్రామంలో నిర్వహించిన ముదిగొండ సామెల్ దశదిన కర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామెల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ముదిగొండ సామెల్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించిన రవీంద్ర కుమార్, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్, ముదిగొండ సంజీవ, బొడ్డుపల్లి కృష్ణ, ముదిగొండ హరిదాస్, బొడ్డు మల్లేష్, ముదిగొండ రాందాస్ తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేట మాజీ కలెక్టర్, ప్రధాన కార్యదర్శి సురేంద్ర మోహన్ కు ఘనం సన్మానం

నల్లగొండ బ్యూరో, జులై 22 (వార్తా వేదిక సూర్య )



"సహకార శిక్షణ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో, సూర్యాపేట మాజీ కలెక్టర్, ప్రధాన కార్యదర్శి అయిన సురేంద్ర మోహన్ ని, శాబ్దుల్లాపురం నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘం అధ్యక్షులు వర్కాల శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# ప్రధాని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి




గట్టుప్పల.జులై 22.వార్త వేదిక సూర్య:

భారత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చాపల మారయ్య, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కర్నాటి సుధాకర్ డిమాండ్ చేశారు. స్థానిక మండల కేంద్రంలో జంతర్ మంతర్ వద్ద జరిగిన లాటి చార్జికి నిరసనగా, విద్యార్థుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 23 రోజులుగా ఢిల్లీ నడిబొడ్డున వేలాదిమంది విద్యార్థులు, యువకులు రోడ్ల మీదికి వచ్చి నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని శాంతియుతంగా నిరసన చేస్తున్న కూడా పోలీసులు అత్యుత్సాహంతో విద్యార్థుల మీద లాఠీ చార్జ్ చేసి విచక్షణారహితంగా రక్తం వచ్చే విధంగా కొట్టడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. సుమారుగా 23 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్షను రాయడం జరిగిందని పేపర్ లీకేజ్ తెర మీదికి వచ్చిన వెంటనే 20 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోయారని వారి చావుకు కారకులైన నరేంద్ర మోడీ మరి విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్లు ఒక నిమిషం కూడా పదవిలో కొనసాగడానికి వీలులేదని ధ్వజమెత్తారు. పర్యావరణవేత్త సోనం వాంగ్ చుక్ ఆమరణ దీక్ష చేస్తుంటే సమాధానం చెప్పలేని బిజెపి ప్రభుత్వం అర్ధరాత్రి దీక్షను భగ్నం చేసి అతనిని నిర్బంధించడం పిరికిపంద చర్య అని విమర్శించారు. విద్యార్థులు యువకులు రాజ్యాంగ పద్ధతిలో తమ హక్కుల కోసం పోరాడుతున్నారని ఈ ప్రభుత్వాలకు కూడా రాజ్యాంగ పద్ధతిలోనే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. తక్షణమే దేశ ప్రజలకు, విద్యార్థులకు, యువకులకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ, విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్లు క్షమాపణలు చెప్పి బేశరథుగా తమ పదవులకు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామాలలో కూడా ప్రజలను ఒక తాటిపైకి తీసుకువచ్చి ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తెచ్చే విధంగా తమ పోరాటాలు ఉంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు టేకుమట్ల కృష్ణ, ఉపాధ్యక్షులు మలిగ శివ, రైతు సంఘం నాయకులు చాపల మారయ్య ఎండి రబ్బాని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కర్నాటి సుధాకర్ కార్యక్రమంలో నాయకులు బుచ్చిరెడ్డి రాములు శ్రీశైలం నరేందర్ సైదులు చంద్రయ్య యాదగిరి నరసింహ జంగయ్య ముత్యాలు మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## చండూరు బస్టాండులో మౌలిక వసతులు కల్పించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

గట్టుపల్ జులై 22 వార్తా వేదిక సూర్య




చండూరు బస్టాండ్ లో మౌలిక వసతులు సరిగ్గా లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చండూర్ బస్టాండ్ ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణం లేక ప్రయాణికులు ఇక్కట్లకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బస్టాండు నిర్మించి కొన్ని సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు నూతన బస్టాండ్ నిర్మించలేదన్నారు. ఈ బస్టాండు కొద్దికొద్దిగా శిథిలా వ్యవస్థ కు చేరుకుంటుందనివెంటనే ప్రభుత్వం స్పందించి నూతన భవనం నిర్మాణం జరగాలన్నారు. చండూరు రెవిన్యూ డివిజన్ అయినందున చండూరు ప్రధాన సెంటర్ అయినా వాటర్ ట్యాంకు వద్ద కూడా మినీ బస్టాండ్ నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ బస్టాండు ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణం లేక గుంతల మయంగా మారిందనీ, ప్రతిరోజు వేలాదిమంది ప్రయాణికులు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు ఈ బస్టాండును వినియోగించుకుంటారని, అక్కడక్కడ ఈ బస్టాండు గోడలకుఅక్కడక్కడ పగులు ఏర్పడ్డాయని. ఈ బస్టాండ్ ఆధునీకరణ పనులకు అవసరమైన నిధులు మంజూరు చేసి పనులను వెంటనే ప్రారంభించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సిపిఎం పార్టీ తరఫున ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం మండల కమిటీ సభ్యులు చిట్టిమల్ల లింగయ్య, మోగుదాల వెంకటేశం, నరసింహ, వెంకన్న, స్వామి, నగేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నేనావత్ బాలు నాయక్ సుడిగాలి పర్యటన

### ప్రతి అర్హుడైన పేద ఓటరికి ఓటు హక్కు కల్పించి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చూడాలి : ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూలై 22 (వార్త వేదిక సూర్య):-



అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించి, ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన సార్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమంలో భాగంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ బుధవారం చింతపల్లి మండలంలో విస్తృత సుడిగాలి పర్యటన నిర్వహించారు ఈ సందర్భంగా గోడుకొండ్ల గ్రామం (4 బూతులు), శాయిరెడ్డిగూడెం గ్రామం, కుర్మపల్లి గ్రామం (2 బూతులు), ఘడియగౌరారం గ్రామం (2 బూతులు), చింతపల్లి మండల కేంద్రం (3 బూతులు), బాలాజీతండా గ్రామం బూతులను సందర్శించి సార్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. బూత్‌ల వారీగా పురోగతిని తెలుసుకుని బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలకు అవసరమైన సూచనలు చేశారు ఇప్పటికే 100 శాతం సార్ ప్రక్రియ పూర్తి చేసిన బూతుల బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. వారి సేవాభావాన్ని ప్రశంసిస్తూ, ఇదే స్ఫూర్తితో మిగిలిన బూతుల్లో కూడా వంద శాతం నమోదు పూర్తి చేయాలని సూచించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని అన్నారు. ఒక్క అర్హుడైన ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా ప్రతి ఇంటిని సందర్శించి వివరాలను పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా పేదలు, గిరిజనులు, మహిళలు, యువత, వృద్ధులు వంటి ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు

ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందాలంటే ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం కావడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అందుకే ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు

సార్ విధివిధానాలపై కార్యకర్తలకు ఎమ్మెల్యే అవగాహన కల్పిస్తూ, దరఖాస్తుల పరిశీలన, అవసరమైన పత్రాల సమర్పణ, ఇంటింటి ధృవీకరణ వంటి అంశాలను జాగ్రత్తగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి బూతులో 100 శాతం సార్ ప్రక్రియ పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన అన్నారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రస్తుత మరియు మాజీ మండల అధ్యక్షులు, ప్రస్తుత మరియు మాజీ ప్రజాప్రతినిధులు, బీఎల్‌ఏలు, బీఎల్‌ఓలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

### బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి...

మహబూబ్ నగర్ బ్యూరో, జులై 22(వార్త వేదిక సూర్య ):



కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని రాష్ట్రంలోని అర్హులైన ప్రతి రైతుకు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి విమర్శించారు.

ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మిడ్జిల్ మండల బీజేపీ అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ (ఎంఆర్వో)కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మురళీకృష్ణ మాట్లాడుతూ, పంట నష్టాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పెద్ద అండగా నిలుస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన ప్రతి రైతుకు బీమా ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ మాట్లాడుతూ, రైతాంగ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం వాటి అమలులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు.

యువ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు పల్లె తిరుపతి మాట్లాడుతూ, రైతుల హక్కుల సాధన కోసం బీజేపీ యువమోర్చా నిరంతరం పోరాడుతుందని, పంట భీమా అమలు అయ్యే వరకు ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు లాలు, రమేష్ జీ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చిత్ర శేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వాసుదేవ్, మండల ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు షహజాది బేగం, ఎల్లయ్య,వస్పుల్ ఆంజనేయులు,కావలి నరేష్, భీమయ్య, విష్ణువర్ధన్, యాదయ్య,చంద్రశేఖర్, జంగయ్య,బిర్లా శేఖర్,నాగేష్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చందంపేట పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్





నల్గొండ టౌన్ జులై 22 వార్త వేదిక సూర్య

జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీల కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ బుధవారం దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని చందంపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన ఎస్పీ స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ, కేసుల నమోదు విధానం, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ ఆస్తుల సంరక్షణ, సిబ్బంది హాజరు రిజిస్టర్లు, ఆయుధాల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ నమోదులు, డిజిటల్ రికార్డుల నిర్వహణ, పోలీస్ సిబ్బందికి అందజేసిన కిట్ల వినియోగం తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

అనంతరం పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎస్పీ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, మహిళలు మరియు చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నివారణ, దొంగతనాల అరికట్టడం, రోడ్డు భద్రత చర్యలు, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల అమలు వంటి అంశాలపై చర్చించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సత్వరమే స్వీకరించి చట్టబద్ధంగా పరిష్కరించాలని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటూ ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించాలని సూచించారు.

విలేజ్ పోలీస్ ఆఫీసర్ (వూా) వ్యవస్థ గ్రామస్థులతో మరింత సమన్వయంతో పనిచేస్తూ పోలీసులపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు కృషి చేయాలని, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే గ్రామాలు, ప్రధాన కూడళ్లు, వ్యాపార సముదాయాలు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు పెంపొందించడం ద్వారా నేరాల నియంత్రణకు సమర్థవంతమైన సహకారం అందుతుందని తెలిపారు.

రాత్రి గస్తీ వ్యవస్థను మరింత పటిష్టంగా అమలు చేయడం, బీట్ అధికారుల పనితీరును నిరంతరం పర్యవేక్షించడం, పెండింగ్ వారెంట్లను వేగవంతంగా అమలు చేయడం, రౌడీ షీటర్లు మరియు అనుమానిత వ్యక్తుల కదలికలపై నిఘా కొనసాగించడం, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన మరియు జవాబుదారీతనంతో కూడిన పోలీస్ సేవలు అందించే దిశగా కృషి చేయాలని సూచిస్తూ పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు మార్గదర్శకాలు జారీ చేశారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో దేవరకొండ డీఎస్పీ శ్రీనివాస్ రావు, ఎస్బీ సీఐ నాగరాజు, డీసీఆర్బీ సీఐ శ్రీను నాయక్, డిండి సీఐ బిసన్న, చందంపేట ఎస్ఐ లోకేష్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాహుల్, ప్రియాంక గాంధీల అక్రమ అరెస్టులను ఖండించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి. ఎస్. వినోద్ కుమార్

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 22 (వార్త వేదిక సూర్య ):

పార్లమెంటరీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంక గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ,నీట్ పేపర్ లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్. వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అశోక్ టాకీస్ చౌరస్తాలో గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన శాంతియుత నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 64
గురువారం
23, జులై 2026



మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్

# మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

**- యువతే సమాజానికి మార్గదర్శకులు: జిల్లా ఎస్పీ డి. జానకి,**

మహబూబ్‌నగర్, జూలై 22(వార్త వేదిక సూర్య ):
తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లోని ఎస్‌వీఎస్ డెంటల్ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ హాజరై విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఈగల్ ఫోర్స్ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ప్రత్యేక అవగాహన వీడియోల ద్వారా మాదకద్రవ్యాల వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజంపై కలిగే దుష్పరిణామాలను వివరించారు. జిల్లా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వ్యసనం ఆరోగ్యం, విద్య, ఉపాధి, కుటుంబ బంధాలు, సమాజంలో గౌరవాన్ని




దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం లేదా రవాణా గురించి సమాచారం తెలిసిన వెంటనే 1908 హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. వ్యసనానికి గురైన వారికి అవసరమైతే డి-అడిక్షన్ సెంటర్ల ద్వారా పునరావాసం కల్పించి సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఈగల్ ఫోర్స్ నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా గోల్డ్, సిల్వర్, బ్రోంజ్ పతకాలు అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ తెలంగాణ ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, ఐపీఎస్ సంతకంతో అప్రిషియేషన్ లెటర్లు, యాంటీ డ్రగ్ సోల్జర్స్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణ ఈగల్ ఫోర్స్ డీఎస్పీ ఎన్. బుచ్చయ్య, ఎస్‌వీఎస్ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ప్రిన్సిపల్ దామోదర్ రెడ్డి, రూరల్ ఎస్ఐ విజయ్ కుమార్, అధ్యాపకులు, ఈగల్ ఫోర్స్ సభ్యులు, సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## డీసీసీ కార్యాలయంలో ఎస్సీ సెల్ నూతన పదాధికారులకు నియామక పత్రాల అందజేత

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 22 (వార్త వేదిక సూర్య ):
మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు ఎ. సంజీవ్ ముదిరాజ్ చేతుల మీదుగా జిల్లా ఎస్సీ సెల్ నూతన పదాధికారులకు నియామక పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పసుల రాజు, టౌన్ అధ్యక్షుడిగా బొర్రా సురేష్ కుమార్, ఉపాధ్యక్షుడిగా వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శులుగా అనుపతి మహేష్,వినోద్ కుమార్, అధికార ప్రతినిధిగా రాజా రాము, జిల్లా ఉపాధ్యక్షుడిగా డి. దేవన్న, అధికార ప్రతినిధిగా బి. రాములు కు నియామక పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎ.పి. మిథున్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి రామలింగం,గడ్డమీది గోపాలకృష్ణతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన పదాధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు ఎ. సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఎస్సీ సెల్‌ను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ప్రతి నాయకుడు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

## నోట్ పుస్తకాలు,పలకల పంపిణీ

నాగర్ కర్నూల్ జులై 22 ( వార్తా వేదిక సూర్య ) :
చారకొండ మండల పరిధిలోని గోకారం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎవరెస్ట్ సర్వీస్ చైర్మన్ ఇమ్మడి బుచ్చయ్య మైక్ సెట్, నోట్ పుస్తకాలు,పలకలు,పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇమ్మడి బుచ్చయ్య మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి భవిష్యత్ వారధులు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అని కొనియాడారు.విద్యార్థులు మంచి ప్రతిభ కనిపిస్తే,వారికి మరింత సహకారం ఇతర స్టడీ మెటీరియల్ అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సుధాకర్, ఉపాధ్యాయులు తగుళ్ళ గోపాల్ పాల్గొన్నారు.

## పలు ప్రజా సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ కార్పొరేటర్...

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 22:(వార్త వేదిక సూర్య ):
మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఌ జిల్లా మేజిస్ట్రేట్‌ను 21వ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తమ డివిజన్‌తో పాటు పట్టణ ప్రజలకు సంబంధించిన పలు కీలక సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో ప్రస్తావించిన అన్ని అంశాలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు 21వ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి మరో చారిత్రాత్మక ఘట్టం

**అత్యాధునిక ఆపరేషన్ థియేటర్ ను ప్రారంభించిన. ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ**

నాగర్‌కర్నూల్ జులై 22( వార్తా వేదిక సూర్య ) :
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి మరో మైలురాయిగా,

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నూతన అత్యాధునిక ఆపరేషన్ థియేటర్ ను ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి కలిసి ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో సూపరెండెంట్ ఉషా రాణి, ఆర్ఎంఓ డాక్టర్ రోహిత్ ,మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్, టౌన్ ప్రెసిడెంట్ జక్కా రాజు ,కౌన్సిలర్లు సింధు, నిజాం ,శంకర్, పద్మ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కా రాజు కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యా నాణ్యత పెంపే లక్ష్యం : అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 22 (వార్త వేదిక సూర్య ):
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యతను మరింత మెరుగుపర్చేందుకు అన్ని స్థాయిల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ పనితీరుపై ఆయన అధ్యక్షతన సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాధికారి (డీఈఓ) వియాకుమారి, మండల విద్యాధికారులు (ఎంఈఓలు), కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి: అదనపు కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 22 (వార్త వేదిక సూర్య ):




జిల్లాలో జలసిరి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, స్వచ్ఛ భారత్ మిషన్, వనమహోత్సవం, ఉద్యానవన పంటల పెంపకం తదితర అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు.

జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన జలసిరి పనులు, ఇందిరమ్మ ఇళ్ల మస్టర్ల జారీ, స్వచ్ఛ భారత్ కింద మరుగుదొడ్ల నిర్మాణం, వనమహోత్సవం గుంతల తవ్వకం, ఉద్యానవన పంటల లక్ష్యాల సాధనపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టుపై భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు

**దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ ఆధ్వర్యంలో రాయచూర్ హైవేపై నిరసన...**

మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 22 (వార్త వేదిక సూర్య ):
మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ శ్రేణులు భారీ ఆందోళన చేపట్టారు. దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) ఆధ్వర్యంలో రాయచూర్ జాతీయ రహదారిపై నిరసన



వ్యక్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, నీట్ పరీక్షా వ్యవహారంలో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, వారికి అండగా నిలిచి పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య గొంతులను అణచివేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించిన ఆయన, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం దురదృష్టకరమన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యే తలరాతలను మార్చే శక్తి" : ఎమ్మెల్యే జీఎంఆర్

**నెల్లికొండి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ**

మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 22(వార్త వేదిక సూర్య ):
దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింతకుంట మండలంలోని వడ్డేమాన్ ప్రభుత్వ పాఠశాలకు నెల్లికొండి గ్రామం నుంచి కాలినడకన వచ్చి చదువుకుంటున్న విద్యార్థుల కోసం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం వడ్డేమాన్, దమగ్నపూర్ గ్రామాలకు చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టైలు, బెల్టులు, షూస్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి సైకిళ్లు అందజేసినట్లు తెలిపారు. "విద్యే తలరాతలను మార్చే శక్తి" అని



పేర్కొంటూ, విద్యార్థులు కష్టపడి చదివి తమ తల్లిదండ్రులతో పాటు గ్రామానికి కూడా మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పచ్చదన పరిరక్షణకు అధికారుల పిలుపు



రామ్‌సింగ్ తండా లో మొక్కలు నాటే కార్యక్రమం

మహబూబ్ నగర్ బ్యూరో, జులై 22(వార్త వేదిక సూర్య ):
పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాభివృద్ధి లక్ష్యంగా రామ్‌సింగ్ తండా గ్రామ పంచాయతీలో గుంతలు తవ్వడం, మొక్కలు నాటే కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎంపీవో, ఏపీఓలతో పాటు గ్రామ ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న హరితహారం, గ్రామాభివృద్ధి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు స్థానికులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటేందుకు గుర్తించిన ప్రదేశాలను అధికారులు పరిశీలించి, గుంతలు తవ్వే పనులను తనిఖీ చేసి, మొక్కల సంరక్షణపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

# రాహుల్ గాంధీ అరెస్ట్‌కు భారీ నిరసన ధర్నా

నాగర్ కర్నూల్ జులై 22 (వార్తా వేదిక సూర్య ) :
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఇటీవల ప్రజా సమస్యలపై జరిగిన నిరసన కార్యక్రమాల సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ని పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

నిర్వహించిన ఈ ధర్నాకు డీసీసీ కార్యదర్శి కొత్త శ్రీనివాసులు,పొదుగు శ్రీనివాసులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమం ప్రారంభంలో ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు



అర్పించారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్,మున్సిపల్ చైర్మన్ తీగల సురేంద్ర కుమార్,కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు, కార్యకర్తలు, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ఆగస్టు 24 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు

**జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్**

నాగర్ కర్నూల్ జులై 22 ( వార్తా వేదిక సూర్య ) :
నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించే 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఈ నెల 24వ తేదీ వరకు సమర్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు హాజరుకావాలనుకునే విద్యార్థులు హ్ట్ప్:://ఎంఫ్.వశ్రీఖఅస్తుఖు.ట్రశీజ.అఅ అనే వెబ్‌సైట్ ద్వారా నిర్దేశిత గడువులోపు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ నమోదు అనంతరం దరఖాస్తు ఫారం, ఎన్ఆర్ (రెండు కాపీలు), ఎస్‌బీఐ కలెక్ట్ ఫీజు రసీదు ప్రింటెడ్ కాపీలను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధృవీకరించి సెప్టెంబర్ 1, 2026లోపు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి సమర్పించాలని తెలిపారు. ధృవీకరణ లేకుండా వచ్చిన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబడవని స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు తమ కుల ధృవీకరణ పత్రాల ధృవీకరించిన ప్రతులను తప్పనిసరిగా జతచేయాలని, దివ్యాంగ అభ్యర్థులు వైద్య ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలని సూచించారు. సంబంధిత ధ్రువపత్రాలు సమర్పించని పక్షంలో వారిని జనరల్ అభ్యర్థులుగా పరిగణిస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రతి అభ్యర్థి ఆదాయ ధృవీకరణ పత్రాన్ని తప్పనిసరిగా జతచేయాలని, లేనిపక్షంలో దరఖాస్తు రద్దు చేయబడుతుందని తెలిపారు. ఎన్ఎంఎంఎస్ పరీక్షను 2026 డిసెంబర్ 1న నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్ తెలిపారు. విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు ఎలాంటి ఆలస్యం చేయకుండా గడువులోపు దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని డిఇఓ రమేష్ కుమార్ కోరారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని అరెస్టు ప్రజాస్వామ్యానికి విరుద్ధం: ఎంపీ డీకే అరుణ...

మహబూబ్ నగర్ బ్యూరో, జులై 22(వార్త వేదిక సూర్య ):
బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ని పోలీసులు అరెస్టు చేయడాన్ని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆమె బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ



వ్యవహారంపై నిరసన వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు శాంతియుతంగా చేపట్టిన ర్యాలీపై పోలీసులు అక్రమంగా వ్యవహరించి, రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో పాటు పలువురు బీజేపీ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆమె పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ గొంతు నొక్కేందుకు పోలీసులను అడ్డుపెట్టుకుని కుటిల రాజకీయాలకు పాల్పడుతోందని డీకే అరుణ ఆరోపించారు. రాంచందర్ రావు అరెస్టు కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. నీట్ (నీట్ ) అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పార్లమెంట్‌లో చర్చకు సిద్ధంగా ఉందని ఇప్పటికే స్పష్టం చేసినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం అనవసర రాద్ధాంతం చేస్తోందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ రాజకీయ డ్రామాలకు స్వస్తి చెప్పి, పార్లమెంట్ సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని ఆమె కోరారు. అలాగే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావుతో పాటు అరెస్టు చేసిన ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలను తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డీకే అరుణ డిమాండ్ చేశారు.

## జడ్చర్ల బొటానికల్ గార్డెన్‌లో అరుదైన డ్రాగన్ ఫ్రూట్ కాండపు పెరుగుదల...

**ఏడు అడుగులకు పైగా పెరిగిన కాండం..**
**వృక్షశాస్త్రవేత్తలను ఆకట్టుకున్న విశేషం...**

మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 22 (వార్త వేదిక సూర్య ):
ఇటీవలి కాలంలో భారతదేశంలో అత్యంత ప్రాచుర్యం పొందిన పండ్లలో డ్రాగన్ ఫ్రూట్ ఒకటిగా నిలుస్తోంది. శాస్త్రీయంగా హయలోసిరియస్ అండేటస్ గా పిలువబడే ఈ మొక్కకు రూపాంతరం చెందిన కాండం ప్రధాన లక్షణంగా ఉంటుంది. కాండంపై నోడ్లు (కణుపులు), ఇంటర్నోడ్లు (కణుపుల మధ్య భాగాలు) స్పష్టంగా కనిపిస్తాయి.



కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య మాట్లాడుతూ, ఇలాంటి అరుదైన వృక్షశాస్త్ర సంబంధిత పరిశీలనలు విద్యార్థులకు ప్రత్యక్షంగా మొక్కల పెరుగుదల, రూపాంతరాలు, జీవ వైవిధ్యంపై అవగాహన పెంచడంలో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. తెలంగాణ బొటానికల్ గార్డెన్ విద్యార్థులకు ప్రయోగాత్మక విద్యతో పాటు అరుదైన వృక్షశాస్త్ర విశేషాలను పరిశీలించే అవకాశాన్ని కల్పిస్తూ పరిశోధనలకు వేదికగా నిలుస్తోందని ఆమె పేర్కొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా...

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 22 (వార్త వేదిక సూర్య ):
ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు సంప్రదాయ పంటలతో పాటు తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. భూత్పూర్ మండల రైతు వేదికలో జిల్లా వ్యవసాయ శాఖ సహకారంతో కోరమాండల్ ఇంటర్నేషనల్ నిర్వహించిన గ్రోమోర్ నానో ఎరువుల అవగాహన కార్యక్రమంలో బుధవారం పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ఎంపికలో మార్పులు అవసరమన్నారు. వ్యవసాయ అధికారులు గ్రామస్థాయిలో రైతులను కలిసి ప్రత్యామ్నాయ పంటలు, నానో యూరియా, ఆధునిక సాగు విధానాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. చిన్న, సన్నకారు రైతులు కొంత విస్తీర్ణంలో ప్రయోగాత్మకంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలని, రైతు వేదికలను విజయవంతమైన రైతుల అనుభవాల వేదికగా తీర్చిదిద్దాలని సూచించారు. మహబూబ్‌నగర్ వ్యవసాయాధారిత జిల్లా కావడంతో రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి వేణుగోపాల్, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడదాం

**- సామ్రాజ్యవాదంతో దేశాలపై విరుచుకుపడుతున్న అమెరికా**

**- ఎండి జహంగీర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు**

భువనగిరి జూలై 22 (వార్త వేదిక సూర్య ): అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. బుధవారం సుందరయ్య భవన్, భువనగిరిలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అధ్యక్షతన " అమెరికా సామ్రాజ్యవాదం – సవాళ్లు " అనే అంశంపై నిర్వహించిన ప్రాంతీయ సదస్సులో జహంగీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అమెరికా తన సామ్రాజ్యవాద కాంక్షతో ఇతర దేశాలతో యుద్ధం చేస్తున్నారని విమర్శించారు. యుద్ధం వల్ల అన్ని దేశాలపై ధరల ప్రభావం పడుతుందని చమురు ధరలు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలపై భారాలు పడతాయన్నారు. సామ్రాజ్యవాద కాంక్షతో ఇతర దేశాలపై అధికారం చలాయించడం కోసం యుద్ధాలను ప్రేరేపిస్తూ ఇరాన్ ఇజ్రాయిల్ లాంటి దేశాలపై ప్రత్యక్ష దాడికి దిగుతూ దేశాల సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని కుట్ర అమెరికా చేస్తుందని విమర్శించారు. అమెరికా చేస్తున్న యుద్ధంపై భారత ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వీడాలని డిమాండ్ చేశారు. అమెరికా సామ్రాజ్యవాదం పెత్తనం దేశం మీద మరింత పెరుగుతుందని, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అదాని, అంబానీ లాంటి సంస్థలకు రాయితీలను కల్పిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తూ నిరుద్యోగాన్ని పెంచుతూ, రైతాంగాన్ని దివాలా తీపిస్తూ తమ పరిపాలన సాగిస్తున్నాడని తెలిపారు. అమెరికా భారతదేశం మీద అనేక విధాలుగా సుంకాల పేరుతో పన్నులు పెంచుతున్న కనీసం నోరు మెదపకుండా మోడీ ఉన్నారని, రష్యా నుండి చమురు కొనుగోలు చేయకూడదని ఆంక్షలు విధిస్తున్న మోడీ ప్రభుత్వం ఎలాంటి ఖండన ఇవ్వకపోవడం విడ్డూరమని వారు తెలిపారు. అదేవిధంగా మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో రోజురోజుకు ధరలు పెరుగుతున్నాయి, నిరుద్యోగం పెరిగింది, ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే విధానాలను తీసుకొచ్చి వ్యవసాయ కూలీల పొట్టగొట్టాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని దీనికి తోడుగా గ్రామాలలో 125 రోజులు పని కల్పిస్తున్నామని తప్పుడు ప్రచారాలు చేసుకుంటుందని వారు అన్నారు. రానున్న కాలంలో ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే ప్రయత్నం బిజెపి చేస్తుందని, అదేవిధంగా విద్యుత్ సవరణ బిల్లును తీసుకొచ్చి పేదవాడికి విద్యుత్ భారాన్ని మరింత పెంచే విధంగా మోడీ ప్రభుత్వ విధానం ఉందని, పేద మధ్యతరగతి ప్రజలకు ఇవ్వని రాయితీలు పెట్టుబడుదారులకు కాంట్రాక్టర్లకు ఇస్తున్నాడని వారు అన్నారు. గతంలో నల్ల చట్టాలను తీసుకురావడం రైతుల పోరాటంతో రైతాంగానికి మద్దతు ధరను ఇస్తామని చెప్పి నూతనంగా విత్తన చట్టాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాడని దీని ద్వారా వ్యవసాయ రంగం దివాళ తీసే అవకాశాలు ఉన్నాయని వారు అన్నారు. కార్మికుల పొట్టకొట్టే లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక వర్గంపై మరింత పని ఒత్తిడిని పెంచాలని బిజెపి చూస్తుందని వారన్నారు. బీహార్ రాష్ట్రంలో ఓట్ల తొలగింపు చేసి అధికారంలోకి రావడం జరిగిందని ఇదే పనిని ఇతర రాష్ట్రాలలో చేయాలనే ప్రయత్నం బిజెపి చేస్తుందని సిబిఐ, ఈడిని తన గుప్పెట్లో ఉంచుకొని రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని తప్పుడు ఆర్థిక విధానాలు అనుసరిస్తూ మతోన్మాదాన్ని పెంచడం లాంటి పనులు బిజెపి చేస్తుందని అన్నారు. వీరితోపాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, మల్లారెడ్డి, చిన్నయ్య, బట్టు రామచంద్రయ్య, శ్రీనివాసచారి పాల్గొని మాట్లాడగా, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, దయ్యాల నర్సింహా, గడ్డం వెంకటేష్ మండల కార్యదర్శులు పల్లెర్ల అంజయ్య, పోతరాజు జహంగీర్, రేఖల శ్రీశైలం, బండారు శ్రవణ్, నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, లావుడియ రాజు, బుర్రు అనీల్, గంధమల్ల మాతయ్య , అన్నంపట్ల కృష్ణ , ఏదునూరి మల్లేష్, కొండమడుగు నాగమణి, కొత్త లలితా తదితరులు పాల్గొన్నారు.







## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



మోత్కూరు, జూలై 22 ( వార్త వేదిక సూర్య ); మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన బీసు అబ్బ సాయిలు, మహమ్మద్ మైబెల్లి మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం ఆయా మృతదేహాలకు మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం. ఆయా కుటుంబాలను పరామర్శించి రూ 5వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో ఆకాల మృతి చెందిన కుటుంబాలకు, ఆడబిడ్డ పుట్టిన దంపతులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని హామీని అమలు చేశానని వెంకన్న తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టో ను వెంకన్న అమలు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పురుగుల వెంకన్న, స్థానిక కాంగ్రెస్ నాయకులు బొల్లెపల్లి శ్రావణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నా

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

రామన్నపేట జూలై 22 (వార్తావేదిక సూర్య ) పున్న జగన్మోహన్ మాట్లాడుతూ ఢిల్లీలో విద్యార్థులు చేపడుతున్న నిరసన కార్యక్రమానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యార్థులపై విచక్షణ రహితంగా దాడి చేయడం ద్వారా వేలాది మంది విద్యార్థులు గాయపడిన సంఘటన చూసి ప్రధాన ప్రతిపక్ష నేతగా కాంగ్రెస్ పార్టీ అధినేత చలో పిఎం హౌస్ నిరసన కార్యక్రమానికి పిలుపునివ్వగా శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేస్తున్న రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ నాయకులకు సమాధానం చెప్పలేక అటు విద్యార్థుల పైన దాడికి సమాధానం చెప్పలేక కుట్రపూరితంగా రాహుల్ గాంధీ పై దాడి చేయడం పిరికిపందల చర్య అని రాహుల్ గాంధీ కుటుంబానికి ఈ దేశం కోసం రక్తం చిందించడం వారి కుటుంబమే ఒక చరిత్ర అని గాంధీ నుంచి నేడు రాహుల్ గాంధీ వరకు ఈ దేశం కోసం రక్తం చిందించినవారు అని తెలుపుతూ. విద్యార్థులపై దాడికి నిరసనగా ప్రధానమంత్రి మోడీ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రామన్నపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణంకాంగ్రెస్ అధ్యక్షుడు జమీరుద్దీన్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కొత్తపల్లి అబ్రహం కుమార్ ఉప సర్పంచ్ మోటె రమేష్ జింకల ప్రభాకర్ రెడ్డి సాల్వేర్ అశోక్ వనం చంద్రశేఖర్ మొహమ్మద్ నాసర్ మొహమ్మద్ అక్రమ్ కోట సుధాకర్ మోటె మహేష్ మొహమ్మద్ అంజాత్ కేశవ దాసు వెంకటేష్ మిర్జా అసలం బేగ్ నోముల ప్రవీణ్ కుమార్ మహమ్మద్ రిజ్వా న్ లెక్కల ప్రవీణ్ మొహమ్మద్ అజార్ బండ అంజిరెడ్డి కొండ శేఖర్ గౌడ్ గడ్డం యాదగిరి మీర్జా ఇ నాయ తుల్లా బేగ్ చింతల కృష్ణ స్వామి దామోదర్ రెడ్డి లవణంసాయి ఎండి సమీర్ సైదాచారి తదితరులు పాల్గొన్నారు



## ఇంటి నిర్మాణాలను 60 ఫీట్ల దూరంగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలి



మోత్కూరు, జూలై 22 ( వార్త వేదిక సూర్య): మోత్కూరు మున్సిపాలిటీ మెయిన్ రోడ్డు కు నూతనంగా నిర్మించే ఇంటి నిర్మాణా లను అద్భుతం ని ు ప్రకారం 60 ఫీట్ల దూరంలో ఇంటి నిర్మాణాలను చేసుకోవాల్సి ఉండగా కొంతమంది రోడ్డుకు అతి దగ్గరలో నిర్మాణాలు చేపడుతున్నారని డిఫెన్స్ వినియోగదారుల హ సంఘం అధ్యక్షులు గుమ్మిడెల్లి పరశురాములు అన్నారు. బుధవారం ఈ మేరకు డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుకు అతి దగ్గరలో నిర్మాణాలు చేపట్టడం వల్ల తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు రోడ్డు కు 60 ఫీట్ల దూరంలో నిర్మించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు పరశురాములు తెలిపారు.

## వైభవంగా 'జాతీయ జెండా దినోత్సవం'

**మిన్నంటిన బ్రిలియంట్ స్కూల్ విద్యార్థుల దేశభక్తి ప్రదర్శన**



ఆత్మకూరు (ఎం), జూలై 22, (వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్ ఆధ్వర్యంలో బుధవారం "జాతీయ జెండా దినోత్సవం"వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు మువ్వన్నెల జెండాకు సెల్యూట్ చేసి, భక్తిశ్రద్ధలతో జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి మాట్లాడుతూ... మన భారత జాతీయ జెండా మన స్వాతంత్ర్యానికి, సార్వభౌమత్వానికి, ఐక్యతకు ప్రతీక అని, జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య సేవలను మరియు దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే దేశభక్తిని, ఉన్నత విలువలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని చేసిన "జై హింద్", "భారత్ మాతాకీ జై" నినాదాలతో పాఠశాల ఆవరణ అంతా దేశభక్తి మారుమోగింది. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా మహాకవి దాశరథి జయంతి



రామన్నపేట జులై 22( వార్త వేదిక సూర్య ): మహాకవి దాశరథి జయంతి సందర్భంగా స్థానిక డిగ్రీ కళాశాలలో తెలుగుశాఖ ఆధ్వర్యంలో "దాశరథి సాహిత్యం- సందేశం" అను అంశంపై విస్తృత ఉపన్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ ఆర్.రత్నమంజుల మాట్లాడుతూ దాశరథి తెలంగాణ సాయుధ పోరాటంలో తన రచనల ద్వారా సమాజాన్ని చైతన్య పరిచిన గొప్ప కవి అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ప్రధానవక్తగా విచ్చేసిన హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధిపతి డాక్టర్ మహమ్మద్ హసేన మాట్లాడుతూ దాశరథి తన జీవితాన్ని తెలంగాణ సమాజం కోసం అంకితం చేసిన మహనీయుడని, అద్భుతంగా రచనలు చేయడమే కాకుండా స్వయంగా ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం అనుభవించిన యోధుడని అన్నారు. కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ తన కవిత్వాన్ని ఆయుధంగా చేసుకొని నిజాం నిరంకుశత్వం మీద తిరుగుబాటు చేసిన వీరుడని, అణగారిన పీడిత తాడిత జనుల ఉద్ధరించడం కోసం కవిత్వం రాసిన ప్రజాకవియని, అటువంటి మహనీయుని నుండి ప్రతి ఒక్కరు స్ఫూర్తి పొందవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.చిన్నబాబు, ఐ క్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. లక్ష్మీ నీలిమ, అధ్యాపకులు అద్దంకి ఆంజనేయులు, డాక్టర్ జి.సునీత డాక్టర్ సిపెాచ్. వెంకట్ గౌడ్, డాక్టర్ డి. కిషన్, డాక్టర్ ఎం. రవీందర్ రావు, డాక్టర్ రాచమళ్ళ శ్రీను,జె. నరేశ్ తదితర అధ్యాపకులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దేశభక్తిని రగిలించిన భారీ జాతీయ పతాకం

**- జెడ్పీహెచ్ఎస్ లో ఘనంగా జాతీయ జెండా ఆమోద దినోత్సవం**

**- పొడవైన త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించిన విద్యార్థులు**



మోటకొండూరు, జూలై 22 (వార్త వేధిక సూర్య):- జాతీయ పతాక ఆమోద దినోత్సవం' పురస్కరించుకుని మోటకొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రదర్శించిన అత్యంత పొడవైన జాతీయ పతాకానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు భక్తిశ్రద్ధలతో గౌరవ వందనం సమర్పించారు. భవిష్యత్తు పౌరులైన విద్యార్థుల్లో జాతీయ భావాన్ని, దేశభక్తిని పెంపొందించే లక్ష్యంతో ఈ భారీ త్రివర్ణ పతాకాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించి వారికి ఒక అరుదైన, స్ఫూర్తిదాయకమైన అనుభూతిని కలిగించారు. ఈ దేశభక్తియుత కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కేతిరెడ్డి రఘురాం రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలి

**- ఎస్సై అశోక్**



మోటకొండూరు, జూలై 22(వార్తా వేధిక సూర్య):- రహదారులపై ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని మోటకొండూరు ఎస్సై అశోక్ మండల ప్రజలకు , వాహనదారులకు సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) ఆదేశాల మేరకు 'రోడ్ సేఫ్టీ / అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మోటకొండూరులో వాహనదారులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ వాహనదారులకు పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు కచ్చితంగా సీటుబెల్ట్ పెట్టుకోవాలని స్పష్టం చేశారు. అతివేగంగా వెళ్లరాదని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్లు వాడరాదని, ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని, సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష అక్రమాలపై బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

**- 24న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు**



రామన్నపేట జులై 22 , (వార్తా వేదిక సూర్య ) నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన అక్రమాలు, అవకతవకలు దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చాయని, దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు డిమాండ్ చేశారు .ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఎస్ఎఫ్ఐ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు. నీట్ పరీక్షల నిర్వహణలో ఏర్పడిన లోపాలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు, అవినీతి ఆరోపణలతో జాతీయ పరీక్షల వ్యవస్థపై విద్యార్థులు, తల్లిదండ్రుల విశ్వాసం దెబ్బతిన్నదన్నారు. ఈ నేపథ్యంలో ఎస్ఎఫ్ఐతో పాటు పలు విద్యార్థి సంఘాలు జూలై 24న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చాయని, ఈ బంద్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, ప్రజాస్వామికవాదులు విజయవంతం చేయాలని కోరారు. చివరగా, కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి వ్యతిరేకంగా జూలై 24న జరిగే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేసి, విద్యార్థుల న్యాయమైన పోరాటానికి సంఘీభావం తెలియజేయాలని వేముల నాగరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్,జిల్లా కమిటి సభ్యురాలు పెద్ది అక్షిత,నాయకులు అప్పం అభిరుప్, నవదీప్ మానస ఉమరేఖ సంతోషం శివాని తదితరులు పాల్గొన్నారు

## గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా నిధులను వెంటనే విడుదల చేయాలి




మోత్కూరు, జూలై 22 ( వార్త వేదిక సూర్య): తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు మరణించి, గాయపడిన గీత కార్మికులకు పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియాను వెంటనే విడుదల చేయాలని గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కె..ఆర్. భవనంలో నిర్వహించిన ఆ సంఘం మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ గీత కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం వృత్తి పెన్షన్ 5000 రూపాయలు ఇవ్వాలని, అదేవిధంగా మున్సిపల్ కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ ప్రాంతంలో తాటి, ఈత చెట్ల వన పెంపకం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి మండల కార్యవర్గ సభ్యులు బత్తిని శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బీసు సత్తయ్య సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్,గీత పనివారల సంఘం మండల కార్యదర్శి బోయిని వెంకన్న,,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు. బీసు సత్యనారాయణ, ఎడ్ల నరేష్ కోశాధికారి లింగాల శ్రీను, నాయకులు సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో విద్యార్థుల అస్వస్థత.. ప్రభుత్వానిదే బాధ్యత

**- నిర్లక్ష్యం వీడి విద్యార్థుల సంక్షేమంపై దృష్టి పెట్టాలి**

**- స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా ఇన్‌ఛార్జి వంగపల్లి అజయ్ స్వేరో డిమాండ్**



యాదాద్రి భువనగిరి/వార్త వేదిక సూర్య :- రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులు వరుసగా అస్వస్థతకు గురవుతున్న ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌ఛార్జి వంగపల్లి అజయ్ స్వేరో తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఆయన ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.గత ఏడాది గురుకులాల్లో విద్యార్థుల మరణాలు, అనారోగ్య ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపినా, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్న ప్రభుత్వ హామీలు నీటిమూటలయ్యాయని ఆయన ఆరోపించారు. మళ్లీ విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతుండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందన్నారు. గురుకులాల్లో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవలపై ఉన్నతాధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి లోపాలను సరిదిద్దాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యాశాఖ అధికారులు ప్రచారాలకే పరిమితం కాకుండా.. సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. అస్వస్థత ఘటనలపై స్వతంత్ర విచారణ జరిపి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన వసతులు కల్పించే వరకు తమ యూనియన్ పక్షాన పోరాటం కొనసాగిస్తామని వంగపల్లి అజయ్ స్వేరో ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంఘం విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా కొల్లోజు శివకుమార్ నియామకం



ఆత్మకూరు (ఎం), జూలై 22, (వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంతెలంగాణ ఉద్యమకారుల సంఘం విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, ఉస్మానియా యూనివర్సిటీ మాజీ విద్యార్థి నాయకుడు కొల్లోజు శివకువార్ నియమితులయ్యారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వెంకటేష్ కలిసి శివకుమార్ కి అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కొల్లోజు శివకుమార్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు మరియు సంఘ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని, అలాగే తెలంగాణ ఉద్యమకారుల సంఘం బలోపేతానికి తనవంతుగా పూర్తిస్థాయిలో తోడ్పాటు అందిస్తానని ఆయన తెలిపారు. శివకుమార్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా ఎంపిక కావడం పట్ల ఆత్మకూరు (ఎం) మండల ప్రజలు, పలువురు ఉద్యమకారులు మరియు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 64 || గురువారం || జులై 23, 2026




# గిరిప్రదక్షిణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట జులై 22 (వార్త వేదిక సూర్య) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి సన్నిధిలో స్వాతి నక్షత్రం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో కొండ చుట్టూ గిరిప్రదక్షిణ నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్వామివారి పాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వేలాది మంది భక్తులతో కలిసి గిరిప్రదక్షిణ పూర్తి చేసి, కొండపై ఉన్న ప్రధాన ఆలయానికి చేరుకుని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూజల అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, స్వాతి నక్షత్రం రోజున శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి గిరిప్రదక్షిణలో పాల్గొనడం ఎంతో ఆనందంగా, ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందన్నారు. స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. యాదగిరిగుట్ట దేవస్థానం రాష్ట్రంలోనే అత్యంత ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా మరింత అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకుంటోందని, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ గిరిప్రదక్షిణలో ఆంధ్రప్రదేశ్ మాజీ ఎంపీ శ్రీ గోరంట్ల మాధవ్, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ అధికారులు, అర్చకులు, అలాగే వేలాదిమంది భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# అంగన్ వాడి టీచర్ ,ఆయా పోస్టుల దరఖాస్తులకు ఆహ్వానం

**మోత్కూరు, జూలై 22 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్స్, ఆయా పోస్టులను భర్తీ చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఓ నాజీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ప్రాజెక్టు పరిధిలోని మోత్కూరు ఆత్మకూరు (ఎం), గుండాల అడ్డగూడూరు మండలాల పరిధిలో ఖాళీగా ఉన్న టీచర్ ఆయా పోస్టులకు రోస్టర్ పద్ధతిలో రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. టీచర్ పోస్ట్ కు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలని, ఆయా పోస్టుకు పదవ తరగతి ఉత్తీర్ణులైనా వారినే విద్యార్హతగా పరిగణిస్తున్నట్లు. తేదీ 01బి 07బి 2026 నాటికి 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునే మహిళ అంగన్వాడీ కేంద్రం పరిధిలో స్థానిక వాస్తవ్యులై ఉండాలని, సదరు గ్రామపంచాయతీకి చెందిన వారై ఉండాలని పేర్కొన్నారు. ఈనెల 22 నుండి 31వ తేదీ సాయంత్రం వరకు దరఖాస్తులకు తుది గడువు తేదీ అని తెలిపారు. ఆత్మకూరు( ఎం) మండలం కామునిగూడెం టీచర్ పోస్ట్ (ఓసి రిజర్వేషన్), గుండాల మండలం సీతారాంపురం 3వ, కేంద్రం( వి. హెచ్), ఆత్మకూరు (యం) మండలం పోతిరెడ్డిపల్లి టీచర్ పోస్ట్ ఎస్టి, అడ్డ గూడూరు మండలం. గోవిందపురం 1 బీసీ ఈ అడ్డ గూడూరు, వెల్దేవి టీచర్ పోస్ట్ కు బీసీ(ఏ ) అడ్డగూడూరు, కొండంపేట టీచర్ పోస్టు ఎస్సీ జనరల్ అజీంపేట టీచర్ పోస్ట్ ఓసి ఆత్మకూరు (ఎం) 3 కేంద్రం ఎస్సీ జనరల్, కొరటికల్ 1 టీచర్ ఓసి ఆత్మకూరు, పల్లెర్ల 2వ, కేంద్రం టీచర్ పోస్టు బీసీ (బి) గుండాల, బండ కొత్తపల్లి 1 కేంద్రం ఎస్టి గుండాల, రామారం 1 ఓసీ , సుద్దాల 2 వ కేంద్రం టీచర్ పోస్ట్ ఎస్సీ జనరల్ మోత్కూరు, దత్తప్పగూడెం 1, ఎస్సీ జనరల్ , దత్తప్పగూడెం 2 ఈడబ్ల్యూఎస్, దాచారం 1 కేంద్రం ఎస్సీ జనరల్ అడ్డగూడూరు, చిర్రగూడూరు టీచర్ పోస్టు బి సి( ఎ) మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కాశవారిగూడెం టీచర్ పోస్ట్ 1 ఓసి మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొత్తగూడెం కేంద్రం ఎస్సీ జనరల్ గా రిజర్వేషన్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.

# 'క్యాచ్ ద రేన్ - సేవ్ ఎవరీ డ్రాప్' కార్యక్రమ బ్రోచర్‌ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య




**యాదగిరిగుట్ట జులై 22 (వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో 'క్యాచ్ ద రేన్ - సేవ్ ఎవరీ డ్రాప్' కార్యక్రమానికి సంబంధించిన అవగాహన బ్రోచర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, వర్షపు నీటిని ప్రతి ఒక్కరూ సేకరించి భవిష్యత్ తరాలకు నీటి వనరులను సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్రస్తుతం భూగర్భ జలాలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో వర్షపు నీటి సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.. ప్రతి ఇంట్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో, వ్యాపార సముదాయాల్లో తప్పనిసరిగా రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేస్తే భూగర్భ జలాలు పెరిగి తాగునీటి సమస్యను చాలా వరకు అధిగమించవచ్చని తెలిపారు. ప్రజల్లో నీటి సంరక్షణపై అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని, "ప్రతి నీటి చుక్కను కాపాడితే రేపటి భవిష్యత్తు సురక్షితం అవుతుంది" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి వాణీ భరత్ గౌడ్, వైస్ చైర్మన్ బరిగె రమ్య రాంచందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




### రాహుల్ గాంధీని ప్రధాని మంత్రిని చేసేందుకు

# కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

**- శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**




**మోత్కూరు, జూలై 22 ( వార్త వేదిక సూర్య):** దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్న లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని. రానున్న రోజుల్లో భారత ప్రధాన మంత్రిగా చేసేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సమిష్టిగా సైనికుల్లా పనిచేయాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని దత్తప్ప గూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎలుగు పార్వతమ్మ యాదయ్య దంపతుల కుమారుడు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి, అనంతరం మోత్కూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గాంధేయ మార్గంలో రాహుల్ గాంధీ విద్యార్థుల కోసం నిరసన చేపట్టారని అందుకు మద్దతుగా ప్రధాని నివాసం వద్ద ధర్నా చేపట్టడాన్ని కేంద్ర ప్రభుత్వం జీర్ణించుకోలేక రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేశారని , ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా విద్యార్థులపై లాఠీచార్జి, బాష్ప వాయువును ప్రయోగించి, విద్యార్థుల భవిష్యత్ ను కాపాడు వచ్చిన ప్రభుత్వమే వారిపై తీవ్రమైన చర్యలు చేపట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. దేశంలో యువత భవిష్యత్ ను ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాహుల్ గాంధీ పాదయాత్ర చేసినప్పటి నుంచి అధికారంలోకి రాకపోయినా, రాత్రి పగలు ఎంతో కష్టపడుతున్నారని, అలాంటి నాయకుడు కాంగ్రెస్ పార్టీలో ఉండడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాన్నారు. వాంగ్ చుక్ అనే సామాజిక ఉద్యమకారుడు విద్యార్థులు పక్షాన నిరాహార దీక్ష చేస్తుంటే వారిపై కూడా కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించి దీక్ష మధ్యలో నుంచి బలవంతంగా తీసుకెళ్లడం ఇది కేంద్ర ప్రభుత్వానికి మంచి పద్ధతి కాదని హితవు పలికారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేకమైన పరిస్థితులు కనబడుతున్నాయని, ఇటీవల కాలంలో కొన్ని టీవీలలో పేపర్లు తరచుగా చూస్తున్నానని, ఇదే అంశంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తనతో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం లో కార్యకర్తలలో సమన్వయం లోపం కలిగిందని చెప్పారన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో మండల అధ్యక్ష పదవులలో సీనియర్ జూనియర్ నాయకుల మధ్య అవగాహన లోపించలేదని ఈ సమస్య పరిష్కారం కోసం కాంగ్రెస్ అధిష్టానం, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి కమిటీ ఏర్పాటు చేసి పరిశీలిస్తున్ననని జగ్గారెడ్డి తనతో చెప్పారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త శ్రమించి పనిచేశారని వారందరినీ కాపాడుకుంటూ ఎమ్మెల్యేని గౌరవించుకుంటూ మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన కార్యకర్తలను కాపాడుకున్న బాధ్యత ఆదర్శన పై ఉందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు. మామూలుగా మన ఇంట్లోనే ఎన్నో సమస్యలు ఉంటాయని అలాంటిది ఇంత పెద్ద కాంగ్రెస్ పార్టీలో సమస్యలు సహజమేనని, వాటిని పరిరనంలోకి తీసుకోదని రాహుల్ గాంధీ నాయకత్వంలో అందరూ కలిసికట్టుగా పనిచేయా లని సూచించారు.. అన్ని పార్టీలలో బేధా అభిప్రాయాలు ఉన్నాయని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలో పదవులు పంపకలో బేధాలు ఏర్పడడం సహజమేనని వాటిని అధిగవించి సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన ప్రజాపాలనగా కొనసాగుతుందని రాబోయే రోజుల్లో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారం వస్తుందని జోష్యం చెప్పారు. పాత కాంగ్రెస్ పార్టీలో సమన్వయం లోపిస్తే సీనియర్ నాయకులు పరిష్కరించాలని.,

కొత్తగా వచ్చిన ఎమ్మెల్యే ఎంపీలు గెలిచిన కూడా అక్కడ పాత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తీసుకుంటుందని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు ఎంతో కష్టపడి గెలిపించుకుంటే కొత్తగా పార్టీకి వచ్చి కాంగ్రెస్ పార్టీ గెలుపు కారణమైన కార్యక ర్తలపై కొత్తగా కాంగ్రెస్ లోకి వచ్చిన ఎమ్మెల్యే లై కేసులు పెట్టడం అనేది బాధాకరమైన విషయన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించుకోవడానికి తనను ఇన్చార్జిగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించిందని తాను సంపూర్ణంగా నిర్వర్తి ంచానని , ఈ ఎమ్మెల్యే గెలుపు కోసం కూడా తాను కృషి చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, ఉపాధ్యక్షులు వంగాల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి అవిశెట్టి అవిలిమల్లు, రాష్ట్ర నాయకులు నూక కిరణ్, నారగోని అంజయ్య, పర్రెపాటి యుగంధర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న గౌడ్, ముశిపట్ల, పొడిచేడు సర్పంచులు పైళ్ళ నర్సిరెడ్డి, జిట్ట సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ సమీర్, మాజీ సర్పంచ్ తండ సత్తయ్య, మండల నాయకులు తీగల నరసింహారెడ్డి, ఎం.డి.షాకీర్ , శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**కాంగ్రెస్ దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని బీజేపీ ఆగ్రహం**



**భువనగిరి టౌన్ జూలై 22 వార్త వేదిక సూర్య** భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జగజ్జీవన్ రామ్ చౌరస్తా లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం

భువనగిరి బీజేపీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ నేతృత్వంలో ఈ నిరసన తెలిపారు .నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ వైఖరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీ ధర్నాల పేరుతో రోజుకో రకంగా దేశంలో అరాచకాలు సృష్టిస్తూ, సంఘవిద్రోహ చర్యలను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. కలుగుల్లో దాక్కున్న దేశ వ్యతిరేక బొద్దింకలన్నీ ఇప్పుడు ధర్నాల ముసుగులో బయటకు వచ్చి దేశ వ్యతిరేక నినాదాలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పడమటి జగన్మోహన్ రెడ్డి రచ్చ శ్రీనివాస్, జిల్లాబి ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, కొప్పుల యాదిరెడ్డి, కదూరి అచ్చియ్య,పట్నం కపిల్, మాధురి చంద్ర, పక్కిరు రాజేందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి మేడికోటేష్, పంచద్దుల బలరాం, కోళ్ల బిక్షపతి, బండారు సుమలత, తుమ్మల యాస్మిన్ ,పట్టణ ఉపాధ్యక్షులు బెజ్జంకి రామకృష్ణా రెడ్డి, కొల్లోజు శ్రవణ్ కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్ళబండి కృష్ణాచారి,ఉడుత భాస్కర్,కొలుచెలిమ మల్లిఖార్జున్, సురేష్ రెడ్డి, ఆంజనేయులు, పృథ్వీ, రాజు,మంగు నర్సింహా రావు,ఆకుతోట రామ, సంతోష్, శివ, మహమ్మద్ భువనగిరి శ్యాంసుందర్, ప్రవీణ్, నాకు వినోద్, అనిల్, అశోక్, రాజు, మోర్చాల అధ్యక్షులు, వివిధ శక్తికేంద్ర ఇన్‌చార్జీలు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీ ఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన



**భువనగిరి టౌన్ జూలై 22, వార్త వేదిక సూర్య** భువనగిరి మున్సిపల్ కార్యాలయం ముందు టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిరసన మూడు నాలుగు రోజుల నుండి మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే తీసుకోకుండా నీటి సమస్య తీవ్రంగా ఉండి బ్రదర్ అండ్ సిస్టర్ ద్వారా స్థానిక ప్రజలు నీరు కొనుక్కునే పరిస్థితి వచ్చింది భారీ ఎత్తున టిఆర్ఎస్ పార్టీ నాయకులు. పురపాలక ఫోర్ లీడర్. కౌన్సిలర్లు కార్యకర్తలు మహిళా నాయకులు నీటి బిందెలతో పురపాలక కార్యాలయం ముందు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి కొన్ని వార్డులలో మాత్రమే బోర్ వేయించడం జరిగింది ప్రతిపక్ష కౌన్సిలర్లు నీటి సమస్య ఉన్న పట్టించుకోకుండా ఉంటున్న. స్థానిక ఎమ్మెల్యే. మున్సిపల్ అధికారులనిపుణులు ఎల్ నీ నో ప్రభాత వర్షాలు లేవని చెప్తున్నా కూడా మున్సిపల్ అత్యవసర సమావేశం నిర్ణయించి నీటి సమస్యపై తగు చర్యలు తీసుకోకుండా కాలయాపన చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్. కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షుడు . మున్సిపల్ ఫోర్ లీడర్. మున్సిపల్ కౌన్సిలర్లు. మాజీ కౌన్సిలర్లు మహిళా నాయకుడు తదితరులు పాల్గొన్నారు

# అండగా ఉంటా.. అధైర్య పడకండి

**- ఎలుగు సందీప్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**



**మోత్కూరు, జూలై 22 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యులు ఎలుగు పార్వతమ్మ యాదయ్య దంపతుల కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శోక సముద్రంలో ఉన్న ఆ కుటుంబాన్ని బుధవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సందీప్ కుటుంబాన్ని పరామర్శించి, అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను 2015 స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో పార్వతమ్మ ఎంపిటిసి సభ్యులుగా ఉండేదని , అటువంటి సమయంలో బారాస ప్రభుత్వం కాంగ్రెస్ ఎంపీటీసీలను ఎంతో ప్రవలోభాలను పెట్టినప్పటికీ పార్వతమ్మ తనకే ఓటు వేశారని గుర్తు చేశారు. ఆ కుటుంబంతో తనకు దశాబ్ద కాలం నుంచి సన్నిహితం ఉందని, పార్వతమ్మ కుటుంబంలో ఇద్దరు పిల్లలు ఉండగా ఆ ఇద్దరు కూడా ఆ కాల మృతి చెందడం దురదృష్టకరమన్నారు. ఆ కుటుంబానికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని అధైర్యపడవద్దని రాజగోపాల్ రెడ్డి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిసిసి ఉపాధ్యక్షులు వంగాల సత్యనారాయణ, మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, జిల్లా కార్యదర్శి అవిశెట్టి అవిలిమల్లు వివిధ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ఇంకుడు గుంతను నిర్మించుకోవాలి



**రామన్నపేట జులై 22( వార్త వేదిక సూర్య )** బుధవారం నాడు రామన్నపేట మండలం లో పంచాయతీ కార్యదర్శులకు మరియు వీబీజీ రాం జి సిబ్బందికి ఎంపీడీఓ రాములు సమీక్ష నిర్వహించిన్నారు . ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రస్తుత వర్ష భావ పరిస్థితిలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత,ప్రతి పొలానికి పంటకుంట, ప్రతి గ్రామంలో ఊట కుంట నిర్మించుకోవాలన్నారు. ఇట్టి సమావేశంలో ఎంపీవో, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ , పి ఆర్ ఏ ఈ , ఏపీవో, మెడికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల మహా మహా ధర్నా

**- ఇచ్చిన హామీలను విద్యుత్ సంస్థలు యాజమాన్యాలు అమలు చేయాలని డిమాండ్**



**సంగారెడ్డి వార్త వేదిక సూర్యా, జూలై 22 :** సంగారెడ్డి జిల్లాలో బుధవారం విద్యుత్ ఉద్యోగులు తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యుత్ ఆర్టిసన్ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న క్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు మల్లు బట్టు విక్రమార్క ఇచ్చిన హామీలు విద్యుత్ యాజమాన్య సంస్థలు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎంప్లాయిస్ సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**